ఇంతకంటె మేలైనవి మీరు కొనలేరు.
SONGSTER GRAMOPHONE NEEDLES
పాడు చింద కుండ చూడుడు
Made by J. STEAD & Co. Ltd. SHEFFIELD ENGLAND

ఆంధ్రపత్రిక.

విజయ సిందూరము
రిజిష్టర్డు
స్త్రీలహిస్టీరియా, కుసుమ వ్యాధులను హరించును.
తులము రు. 4-0-0.
శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ
హెడ్ ఆఫీసు:- ఏలూరు

316394

The Andhra Patrika, Madras. } Regd No. 1118. Vol. 33 SATURDAY 17th August 1946 No. 118 వెల ఒకఅణా { Founder: K. Nageswara Rao.

ప్రభుత్వనిర్మాణంలో కాంగ్రెస్‌తో సహకరించుటకు జిన్నా నిరాకరణ

కాంగ్రెస్, లీగ్ అధ్యక్షుల సమావేశపర్యవసానం

ముందుకార్యక్రమం మామూలుగానే సాగుతుందని నెహ్రూ ప్రకటన

వివరాలు చర్చించుటకు నేడు వేవెల్‌తో నెహ్రూ సంప్రతింపులు

బొంబయి, ఆగస్టు 16: తక్షణ తాత్కాలిక జాతీయప్రభుత్వ నిర్మాణమున కాంగ్రెస్‌కు తన పార్టీ సహకారమునివ్వ ముస్లింలీగ్ అధ్యక్షుడు జిన్నాగారు నిరాకరించిరని కాంగ్రెస్‌అధ్యక్షుడు పండిట్ జవహరలాల్ నెహ్రూ నేడుదయం ఇక్కడ జరిగిన పత్రికావిలేఖరుల సమావేశములో ప్రకటించాడు.

తాత్కాలికప్రభుత్వ నిర్మాణమున ప్రస్తుతంలో ఒక్క ముస్లింలీగ్ తప్ప మిగిలిన అన్ని వర్గాలవారు కాంగ్రెస్‌తో సహకారంచేయడానికి అంగీకరించినట్లు కూడా నెహ్రూ తెలియజేశాడు.

లీగ్ సహకారం లభ్యంకానందువల్ల కాంగ్రెస్ ఏమీ చేయకుండా ఊరుకోలేదని అన్నాడు. ఇతరుల సహకారాన్ని తాము ఎప్పుడూ వాంఛిస్తూనే ఉంటామనీ, లభించినప్పుడు స్వీకరిస్తామనీ, ఈ విశాలదృష్టితోనే తాము ఏపనైనా చేస్తామనీ కాంగ్రెసు అధ్యక్షుడు వివరించాడు.

రాజప్రతినిధిని కలుసుకొనినమీదట ఇతర షరతులన్నీ అంగీకారంగా ఉండేపక్షంలో కాంగ్రెస్‌ప్రభుత్వనిర్మాణ కార్యక్రమాన్ని కొనసాగిస్తుందని జవహరలాల్ విస్పష్టం చేసాడు.

పండిట్ జవహరలాల్ నెహ్రూ రాజప్రతినిధిని రేపు కలుసుకోబోతున్నాడు.

పండిట్ నెహ్రూ పత్రికా విలేఖరులతో గంటసేపు సంభాషించాడు. వివరాలను గురించి తానేమీ చర్చించదలచలేదనీ, ఇంతవరకూ జరిగిన కథా క్రమం మాత్రం ప్రజలకు తెలియ జేస్తాననీ ముందుగానే చెప్పాడు. ఆ తరువాత నెహ్రూ ఇలా చెప్పాడు:

"నేను వర్ధాలో ఉండగా కొన్నాళ్ల క్రితం రాజప్రతినిధినుండి నాకొక లేఖ వచ్చింది. బ్రిటిషుప్రభుత్వ సమ్మతిపైన రాజప్రతినిధి కాంగ్రెసు అధ్యక్షుని హోదాలో నన్ను తాత్కాలిక ప్రభుత్వ నిర్మాణమునకు ప్రతిపాదనలు చేయవలసిందిగా ఆ జాబులో కోరాడు. అది చాలా మామూలు జాబు, నేను చెప్పినదానికంటే అందులో ఎక్కువగానీ తక్కువగానీ ఏమీలేదు. ఆ జాబు అర్థం ఏమిటో మీరే తెలుసుకోండి.

"తాత్కాలిక ప్రభుత్వనిర్మాణానికి ప్రతిపాదనలుచేయ నేను సిద్ధంగా ఉన్నానని రాజప్రతినిధికి తెలియచేయవలసిందిగా కాంగ్రెసు కార్యవర్గం నిర్ణయించింది. నేను పైన తెలిపినట్టి జాబుగాక మరే ఇతరజాబూ, ఈ సందర్భంలో, రాజప్రతినిధినుండి నాకురాలేదు."

"ఇప్పటిస్థితి కొంచెం సందిగ్ధంగాఉంది. రాజప్రతినిధి తరపునా, మా తరపునా చేయబడిన ప్రకటనలు కొంతవరకు విషయాన్ని విస్పష్టంచేస్తున్నవి. నేనీమధ్య ఢిల్లీలో రాజప్రతినిధిని కలుసుకున్నప్పుడు తాత్కాలిక ప్రభుత్వం గురించి మాట్లాడనే లేదు. అసలు ఈ ప్రస్తావనే రాలేదు. ఈ విషయంలో కాంగ్రెసుకూ రాజప్రతినిధికీ మధ్య ఏదో రహస్య ఒప్పందం, ఉందనికొందరంటున్నారు. అలాంటి దేమీ లేదని నేను చెప్తున్నాను."

2 వ పేజీ చూడుడు

చైనా విషమావస్థకు

కారకులు కొమింటాంగు పార్టివారు

చైనా కమ్యునిస్టుల ప్రకటనము

నాంకింగ్ ఆగస్టు 15: ఇటీవల చియాంగ్ కేషేక్ ప్రకటనములో తిరుగుబాటును అణచివేస్తానని చెప్పినందువల్ల చైనా కేంద్రప్రభుత్వము యుద్ధాన్ని కాంక్షిస్తూ ఉంది అని చైనాకమ్యునిస్టులు చియాంగ్ కేషేక్ ప్రకటనకు జవాబుఇచ్చినారు. ఈ నాడు చైనాలో రాజకీయార్థిక సాంఘిక విషమావస్థకు అంతటికిన్నీ కొమింటాంగు పార్టీవారే బాధ్యులనికూడా కమ్యునిస్టు పార్టీవారి జవాబులో తెలియచేసినారు.

పాంఫై అలజడి

పాంఫై, ఆగస్టు 15: చైనా, అమెరికా దండును బరకాసులలోనూ, నౌకలలు యుద్ధపు పోడలలోనూ ఉండవలసిందని ఈరోజున హఠాత్తుగా ఉత్తరువులు చేసినారు. పట్టణము అంతటా కమ్యునిస్టులు అల్లరులు సాగిస్తారని వర్తమానాలు వస్తువున్నందువల్ల దండునూ నౌకాబలాన్నీ సిద్ధముగా ఉంచతలచి ఈ విధముగా చేసినారు. అధికార సౌధములలో ఇనుమిక్కిలిగా పహరాచేస్తున్నారు. నగరపోలీసులు గస్తితిరుగుతూ బండ్లనూ, బాటసారులనూ సోదాచూస్తున్నారు. మొత్తము జనము ప్రశాంతముగా ఉన్నారు.

కొత్తగా హైఫా చేరిన యూదుల నిరశనదీక్ష

యూదునాయకులతో బ్రిటిష్ వలసల కార్యదర్శి సంప్రతింపులు

లండన్, ఆగస్టు 16: పాలస్తీనాలోకి అక్రమంగా వలసపోదామని, కొత్తగా హైఫారేవు చేరిన 1400 మంది యూదులు నిరశన దీక్షపట్టినట్లు తెలుస్తున్నది.

రెండురోజులక్రితం ఒకబ్రిటిష్ డిస్ట్రాయర్ తమ ఓడలను అటకాయించగా వీరిదీక్ష పట్టారనీ, వీరిని సైప్రెస్ పంపడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయనీకూడా తెలుస్తున్నది.

సైప్రెస్ గవర్నరు 10 వేలమందిని ఉంచడానికి వీలుగా మకాము లేర్పరచవలసిందని ఉత్తరువు చేశాడు.

జెరూసలేములో నిన్న జనరల్ పోస్టాఫీసూ, మున్సిపల్ కచేరీలూ, బాంకూ ఒక గంటసేపు ఖాళీచేయబడినాయి. దౌర్జన్యవాదులు ఈ భవనాలను పేల్చి పారవేయనున్నారనే హెచ్చరికలు రావడంవల్ల ఈ పని జరిగింది.

లండన్లో బ్రిటిషువలసశాఖ కార్యదర్శి జార్జిహాల్ ప్రపంచయూదు సంఘ అధ్యక్షుడు డాక్టర్ బామ్ వీజ్మన్‌నూ, అమెరికా యూదుసంఘ అధ్యక్షుడు డాక్టర్ స్టీఫెన్ వైస్‌నూ, యూదుసంఘ కార్యవర్గ సభ్యుడు డాక్టర్ గోల్డుమాన్‌నూ కలుసుకొని సంప్రతింపులు జరిపాడు.

ఈ సమావేశంలో పాలస్తీనా భవిష్యత్తు విషయమై జరుగనున్న సమావేశంలో యూదుల ప్రాతినిధ్యానికి సంబంధించి చర్చజరిగిందనీ, ఈసమస్య సంతృప్తికరంగా పరిష్కారమవుతుందనే తమఆశ అనీ వీజ్మన్ అన్నాడు. ఈసమావేశం 2 గం. సేపు జరిగింది.

పాలస్తీనా హైకమీషనర్ జనరల్ సర్ ఆలన్ కన్నింగ్‌హామ్ ఇవ్వాళ ఒక వలస నిజంగనల ఉత్తరువు జారీచేశాడు. ఈ ఉత్తరువు ప్రకారం సెప్టెంబరు 14 వ తేదీతో ముగిసే మాసంలో యూదులకు 1500 వలస అనుమతి పత్రాలూ, అరబ్బులకు 100 అనుమతి పత్రాలూ మంజూరు అయినాయి.

అమెరికా అధ్యక్షుడు హారీ ట్రూమన్ వద్దనుంచి నిన్నవచ్చిన ప్రత్యుత్తరాన్ని పరిశీలించేందుకు బ్రిటిషు ప్రధాని అట్లీ రేపు మంత్రివర్గ సమావేశం జరుపుతాడని తెలుస్తున్నది.

ట్రూమన్, 'పాలస్తీనా సమస్య పరిష్కారానికి తోడ్పడవచ్చునని తనకు తోచిన కొన్ని సూచనలను' బ్రిటిషు ప్రభుత్వానికి అందచేశాడని వైట్ హౌస్ ప్రెస్ సెక్రెటరీ తెలియచేశాడు.

'అరబ్బు' యూదు ప్రతినిధులతో చర్చించేందుకు ప్రాతిపదికగా ఉపయోగపడే ఒక రాజీ ప్రతిపాదనను' ట్రూమన్ ఆమోదించాడనీ, దానినే అతడు బ్రిటిషు ప్రధానికి పంపాడనీ, ఈ ప్రతిపాదనను అమెరికా రాజ్యాంగశాఖ తాత్కాలిక కార్యదర్శి డీన్ ఆచెసన్ పాలస్తీనా యూదుసంఘ కార్యవర్గసభ్యుడైన డా॥ గోల్డ్‌మాన్‌తో సంప్రతించి తయారుచేశాడనీ తెలుస్తున్నది.

పారిస్‌సమావేశంలోపరస్పరనిందలు

రష్యా వైఖరిని ఖండిస్తూ బైరన్స్, అలెగ్జాండర్ల ప్రసంగాలు

పారిస్, ఆగస్టు 15: పారిస్ సమావేశంలో ఇవ్వాళ అమెరికా, బ్రిటన్ల ప్రతినిధులు (బైరన్స్, అలెగ్జాండర్) సోవియట్ ప్రతినిధి (మొలటావ్) మొన్న ఇటలీ ఒడంబడిక విషయమై మాటలాడుతూ తమ ఉద్దేశాలకు అపార్థాలు కల్పించాడనీ, లేనిపోని నిందలు వేశాడనీ శాంతి సమావేశం జరుగుతున్న వేదికమీద నిలబడి శాంతిస్థాపనకు ఉపకరించనట్టి ఉపన్యాసాలు చేయడమే అతను పనిగా పెట్టుకొన్నట్టున్నదనీ, తామీ సమావేశానికి వచ్చినది శాశ్వత శాంతిస్థాపనకేగాని ప్రాదేశిక, ఆర్థికప్రయోజనాలు పొందడానికి కాదనీ సోవియటు ప్రతినిధి ధోరణిని విమర్శిస్తూ ఉపన్యసించారు.

ఇటలీ, గ్రీసులను మొలటావ్ లెగనాడడం బాగాలేదనీ, గ్రీసు ఏనాడో ఫాసిస్టు దురాక్రమణకు ఎదురునిలిచి పోరాడిందనీ, ఇటలీ కూడా ఏకరాట్పభుత్వానికి ఉద్వాసన చెప్పి ప్రజాస్వామికాన్ని వలచిందనీ వారన్నారు.

ప్రతినిధులు ఒకరిపై ఒకరు అనుమానాలూ, భయాలూ పెట్టుకోక, అనవసర వాదప్రతివాదాలు మానుకొని, ఈ సమావేశంపని త్వరలో తెమిలేటందుకూ, యూరప్‌లో శాంతిస్థాపన శీఘ్రమే జరిగేటందుకూ కృషిచేయాలని విజ్ఞప్తి చేశారు.

మొలటావ్ సమాధానమిస్తూ, బైరన్స్, బెవిన్లు తాను అననిమాటలను అన్నట్లు చెప్తున్నారనీ, ఆర్థికావకాశాలు అందరికీ సమానంగా ఉండాలన్న సూత్రాన్ని అంతగా కోరేవారు, అది 18 మాసాలుమాత్రమే అమలులో ఉండాలని ఎందుకుమరతు పెట్టాలనీ, అదిమంచిదైనప్పుడు ఎల్లకాలం ఎందుకుండరాదనీ, చిన్నరాజ్యాలు ఈ సూత్రాలన్నీ అంగీకరించవనీ, ఆమాటకొస్తే బ్రిటనే తన సామ్రాజ్యంలో ఉదాహరణకు భారతదేశంలో ఈ సూత్రం అమలు జరగడానికి అంగీకరించదనీ, ఇది పెద్ద రాజ్యాలవారు బలహీనమైన చిన్న రాజ్యాలను చెప్పచేతల్లో ఉంచుకొనేందుకు పన్నే పన్నాగమనీ అన్నాడు.

"రాజప్రతినిధి నిర్ణయాన్ని అనుసరించి తాత్కాలికప్రభుత్వంలో చేరుట సాధ్యంకాదు"

కాంగ్రెస్ అధ్యక్షుని ఆహ్వానాన్ని తిరస్కరిస్తూ లీగ్ అధ్యక్షుని లేఖ

బొంబాయి, ఆగస్టు 15: కాంగ్రెస్ మహాసభాధ్యక్షులగు పండిత నెహ్రూగారికిని లీగు అధ్యక్షులగు జిన్నాగారికిని మధ్య నడిచిన లేఖలు దిగువ పొందుపరుపబడుచున్నవి:

ఆగస్టు 13 తేదీన వార్ధానుండి పండిత నెహ్రూగారు జిన్నాగారికిట్లు వ్రాసిరి:

తాత్కాలిక ప్రభుత్వ తత్క్షణనిర్మాణమునకు సూచనలు గావింప కాంగ్రెస్ సభాధ్యక్షుని హోదాలో నన్ను రాజప్రతినిధి ఆహ్వానించిన విషయము మీకు తెలిసియేయున్నది. ఈ ఆహ్వానమును నేను అంగీకరించితిని. తాత్కాలిక కొయలిమను ప్రభుత్వ నిర్మాణమునందు మీ సహకారమునకై ప్రయత్నించుట నా ప్రథమకర్తవ్యగా నుండవలెనని భావించుచున్నాను. సాధ్యమైనంతవరకు అన్నిపక్షముల ప్రతినిధులతో కూడిన తాత్కాలిక ప్రభుత్వము నేర్పరుప మేము వాంఛించుచున్నాము. నిర్ణయమునకు వచ్చుటకు పూర్వము ఈవిషయమును మీరు యింకా నాతో చర్చింప గోరేయెడల బొంబాయిలోగాని, మీ రెచ్చటనున్న నచ్చటగాని సంతోషపూర్వకముగా మిమ్ములను కలిసికొని మాట్లాడెదను. వార్ధానుండి నేను ఆగస్టు 14 తేదీన బయలుదేరి 15 తేదీ మధ్యాహ్న సమయమునకు పూర్వము బొంబాయిచేరెదను. బహుశః ఆగస్టు 17 తేదీన నేను బొంబాయినుండి ఢిల్లీకి బయలుదేరి వెళ్లెదను.

జిన్నాగారి సమాధానము

ఈ లేఖకు ఆగస్టు 15 తేదీన జిన్నాగారు బొంబయినుండి ఈ క్రింది సమాధానము పంపిరి:

ప్రియమైన జవహర్లాల్‌గారికి:

13 తేదీన మీరుపంపిన ఉత్తరము చేరినది. రాజప్రతినిధికిని మీకును మధ్య యేమి వ్యవహారము జరిగినదో నాకు తెలియదు. మీ యిద్దరు యెట్టి ఏర్పాటుచేసికొంటిరో గూడ నాకు తెలియదు. తాత్కాలిక ప్రభుత్వ నిర్మాణమునకు సూచనలు గావింపకాంగ్రెసు మహాసభాధ్యక్షుని హోదాలో మిమ్ము రాజప్రతినిధి ఆహ్వానించెనని ఆహ్వానమును మీరు అంగీకరించితిరని మీరు మీ లేఖలో చెప్పు విషయముతప్ప మరేమియు నాకు తెలియదు. గవర్నరు జనరలు కార్యవర్గ మేర్పరుప రాజప్రతినిధి మిమ్ము నియమించెనని, మీ సలహామ అంగీకరించి, మీ సలహాప్రకారం కార్యకైకొని, తదనుసారము తన కార్యవర్గమును యేర్పరుప యిదివరకే రాజప్రతినిధి అంగీకరించెనని దీనియర్థమునుచో అట్టిస్థితిని, ఆప్రాతిపదికపై నేను అంగీకరించుట సాధ్యముకాదు. ఐనప్పటికి, హిందూ ముస్లిం సమస్యను పరిష్కరించుటకును, ప్రస్తుత విషమ ప్రతిష్టంభనమును తొలగించుటకును కాంగ్రెసు పక్షమున మీరు నన్ను చూడగోరే యెడల నేటిసాయంకాలము 6 గంటలకు సంతోషపూర్వకముగా నేను మిమ్ములను చూచెదను. దురదృష్టవశమున, మీలేఖ నాకు అందుటకు పూర్వమే దానిలోని సారాంశము పత్రికలకెక్కినది. కనుక నేనువ్రాసిన ఈలేఖను గూడ పత్రికలకు విడుదల చేయవలెనని ప్రార్థించుచున్నాను.

పండిత నెహ్రూ వివరణ

ఆగస్టు 15 వ తేదీన పండిత నెహ్రూగారు జిన్నాకు ఈ క్రింది లేఖ పంపిరి:—

నేటి తేదీ గల మీ లేఖ మధ్యాహ్నము ఒంటిగంటకు చేరినది. మీ లేఖ కెంతయు కృతజ్ఞుడను.

ఇదివరకు ప్రచురింపబడిన విషయములు తప్ప రాజప్రతినిధికిని నాకును మధ్య యేమియు జరుగలేదు, మూడు ముక్కలలో రాజప్రతినిధి నాకు సూచన గావించెను. ఆసూచనను నేను అంగీకరించితిని. ఇంతకు మినహా మా ఉభయుల మధ్య యెట్టి యేర్పాటూ జరిగియుండలేదు. వెంటనే తాత్కాలిక ప్రభుత్వ మేర్పరుచుటకు మేము సూచనలు గావింపవలెనని ఆయన మమ్ములను కోరెను. బ్రిటిషు ప్రభుత్వము వారి అంగీకారముతోనే ఆయన యిట్లు కోరెను. గవర్నరు జనరలు కార్యవర్గము విషయమై ఆయన ప్రస్తావించియుండలేదు. ఈదేశ దైనందిన పరిపాలనములో తాత్కాలిక ప్రభుత్వమునకు సాధ్యమైనంత యెక్కువస్వేచ్ఛ యుండునని తెలియుచున్నది. కాంగ్రెసు మహాసభాధ్యక్షునికిని రాజప్రతినిధికిని మధ్య నడచిన లేఖలలో, ఇదివరకే పత్రికలలో ప్రచురింపబడిన లేఖలలో ఈ విషయము తెలుపబడియున్నది.

రాజప్రతినిధి మూడు ముక్కలలో ఆహ్వానముగావించి, మేమా ఆహ్వానము నంగీకరించిన తరువాత రాజప్రతినిధిని కలిసికొను అవకాశముగాని, ఆయనతో ఈ విషయమును యెక్కువ సమగ్రముగా చర్చించు అవకాశముగాని నాకు కలుగలేదు. రెండు మూడు రోజులలో ఆయనను కలిసికొని, సమగ్రంగా ఈ విషయమును చర్చింప వీలునని ఆశించుచున్నాను. ఐనప్పటికి మొదట మీకువ్రాసి, మీ సహకారము నపేక్షింపవలెనని మేము వాంఛించితిమి. దేశము నెదుర్కొనుచున్న అత్యవసర సమస్యలను పరిష్కరించుటకుగాను సాధ్యమైనంతవరకు అన్నిపక్షముల ప్రతినిధులతో కూడిన ప్రభుత్వ మేర్పరుప మేము వేగిరపడుచున్నాము. ఇది సహజమే గదా?

'గవర్నరు జనరలు కార్యవర్గము నేర్పరుప రాజప్రతినిధి మిమ్ములను నియమించెనని, మీసలహాపై తన కార్యవర్గము నేర్పరుప యిదివరకే ఆయన అంగీకరించెనని దీనికి అర్థమునుచో ఆపరిస్థితిని, ఆప్రాతిపదికపై నేను అంగీకరింపజాలను' అని మీరు మీ లేఖలో తెలిపియున్నారు. మీరిట్లనుట సంతాపకారణమగుచున్నది. పరిస్థితులను యింకా సమగ్రముగా విచారించినమీదట మీ నిర్ణయమును పునర్విచారించుకొన మీరు సుముఖులుగా నుండవచ్చును. మీ నిర్ణయమును పునర్విచారించుకొన మీరు సుముఖులుగా నున్నయెడల మేము అత్యంతము సంతసించెదము. ఇందుకుగాను మీరు వాంఛించునెడల నేను సంతోషపూర్వకముగా మిమ్ములను చూచెదను.

(2-వ పేజీ చూడుడు)

ప్రకటన

మేము, హోల్ సేల్ స్టేషనర్సుగాను, మాన్యుఫాక్చరర్సు రెప్రజెంటేటివులుగాను, దిగువ విలాసమున మా ఆఫీసును తెరచినామని స్టేషనరీ మర్చెంట్సుకు, బుక్ సెల్లర్లకు జనరల్ మర్చెంట్సుకు తెలుపుటకు సంతసించుచున్నాము. పాఠశాలలకు, ఆఫీసులకు సంబంధించిన అన్ని రకములైన స్టేషనరీకి ఆర్డర్లు కోరబడుచున్నవి.

ది జనరల్ స్టేషనర్సు (మద్రాసు) లిమిటెడ్,
289, చైనాబజార్, ఫ్రూట్ మార్కెట్‌కు ఎదురుగా.
జి. టి. మద్రాసు.

ప్రకటన

ది మద్రాసు వనస్పతి లిమిటెడ్

రిజిష్టర్డు ఆఫీసు:
99-ఏ, ఆర్మీనియన్ వీధి, జి. టి., మదరాసు. 1.

ది మద్రాసు వనస్పతి లిమిటెడ్‌వారు విళ్లుపురంలో మొట్టమొదట నిర్మించదలచిన 10 టన్నుల ప్లాంటుకు బదులు 25/20 టన్నుల వనస్పతి ప్లాంటును నిర్మించడానికి ప్రభుత్వమువారు అనుమతి యొసంగినట్లు తెలియజేయుటకు మేము మిక్కిలి ఆనందించుచున్నాము. ఈ పెద్ద ప్లాంటు నిమిత్తం ఉత్పత్తిదార్లకు వెంటనే ఆర్డర్లు ఇవ్వబడినవి. యంత్రసామగ్రిలో చాలభాగం ఇటీవల ఓడలో రవాణాచేయబడినది. అందువలన ఈ ఫ్యాక్టరీ వచ్చే ఏప్రిల్ నెలలో పని ప్రారంభించగలదు. ఈయంత్రాల ఉత్పత్తికి మేము మొదటి ప్రాస్పెక్టసులోసూచించిన పరిమాణానికి రెట్టింపు వుంటుంది. ఈవిధంగా యంత్రసామగ్రి విషయంలో హెచ్చుతున్న పెట్టుబడికిగాను తిరిగి మేము ఒకటికి రు 100/-ల చొప్పున 5,000 సాధారణ షేర్లను, మేము ఒకటికి రు 100/- చొప్పున 5,000- 5½% పన్నులేని క్యుములేటివ్ ప్రిఫరెన్సు షేర్లను జారీ చేయడానికి ఈ కంపెనీవారికి అనుమతి ఒసగబడినది. ఈ షేర్లు ప్రస్తుతపు షేర్ హోల్డర్లకు మాత్రమే వారికి ఇదివరకు గల షేర్ల నిష్పత్తిలో ఒసగబడుతాయి. ఇలా షేర్లను ఇస్తున్నట్లు తెలియపరుస్తున్న లేఖను రిసన్సిలేషను లేఖను షేరు హోల్డర్లకు టపాలో పంపబడుతున్నవి. రైట్ షేర్లపై పంపే దరఖాస్తులు 1946 సెప్టెంబరు 17-వ తేది సాయంకాలము 5 గంటలలోపున ఈ కార్యాలయం చేరాలి.

13 సెప్టెంబరు 1946 లగాయతు 1946 సెప్టెంబరు 19-వ తేదివరకు ఈరెండు రోజులతో సహా ఈకంపెనీ ట్రాన్సఫరు బుక్కులు మూసివేయబడివుంటాయి.

ఇప్పుడు జారీచేస్తున్న వాటాలను గురించిన వివరాలను కంపెనీ రిజిష్టర్డు ఆఫీసునుండి తెలుసుకోవచ్చును.

మదరాసు, 15-8-46.
కే. వి. సుబ్బారావు అండ్ కంపెనీ,
మేనేజింగు ఏజంట్లు.

గంటల పంచాంగం

వ్యయ సం॥ శ్రావణ బ॥ పంచమి
1946 సం॥ ఆగస్టు 17 శనివారం
శ॥ పం రా 11-26 శే రా 9-30 వర్జ్యం
ప 9-54 ల 11-27 కు.

బ॥ షష్ఠి ఆగస్టు 18 ఆదివారం
ఆ॥ మ రా 9.42 అర్వ రా 8-34 వర్జ్యం
సా 4-43 ల 6-15 కు.

ఆంధ్రపత్రిక
వ్యయ సం॥ శ్రావణ బ॥ పంచమి
శనివారము

జిన్నాగారి నిరాకరణ

తాత్కాలిక ప్రభుత్వ స్థాపనలో ముస్లింలీగు సహకారమును పొందుటకు కాంగ్రెసు అధ్యక్షులు చేసిన ప్రయత్నములు విఫలమైనవి. లీగు సహకారమును అర్థించుచు జిన్నాగారికి జవహరలాల్ నెహ్రూగారు వ్రాసిన లేఖకు సమాధానమొసగుచు "గవర్నర్ జనరల్ కార్యవర్గమును ఏర్పాటు చేయవలసినదిగ మిమ్ముల నాదేశించి, మీ సలహాను అంగీకరించి ఆ ప్రకారము కార్యవర్గమును ఏర్పాటు చేయుటకు రాజప్రతినిధి ఉపక్రమింప నిశ్చయించుకొని ఉన్న పక్షమున అట్టి స్థానమును నేను అంగీకరించుట సాధ్యము కాదు." అని జిన్నాగారు తెలిపిరి.

రాజప్రతినిధి, జూను 16 వ తేదీ ప్రకటనయందలి 8 వ పేరాను అనుసరించి తాత్కాలిక ప్రభుత్వమును ఏర్పాటు చేయనుద్యమించెను. ఆ ప్రకార మే ర్పడు కార్యవర్గమున మే 16 వ తేదీ ప్రకటనమును నిరాకరించినట్టి ముస్లింలీగుకు ప్రాతినిధ్యము ఉండుటకై వీలులేదు. సిక్కులు ముస్లింలీగు మే 16 వ తేదీ ప్రకటనమును నిరాకరించి ఉండినందుననే రాజప్రతినిధి తాత్కాలిక ప్రభుత్వ నిర్మాణమునకు ప్రతిపాదనలు చేయవలసినదిగ రాష్ట్రపతిని కోరియుండెను. అట్టిది ప్రజాస్వామ్య సిద్ధాంతమున కనుగుణముగనుండుట కాకతాళీయమె. ఈ స్థితిలో కాంగ్రెసు అధ్యక్షులు లీగ్ సహకారమును అర్థించుట అవసరమా? సమంజసమా? యను ప్రశ్నల కవకాశము లేకపోలేదు. నెహ్రూ కోరికను మన్నించి జిన్నాగారు తాత్కాలిక ప్రభుత్వములో చేరుటకు సమ్మతించిన రాజప్రతినిధి అభ్యంతర పెట్టకుండునా? అప్పుడది జూను 16 తేదీ ప్రకటన 8 వ పేరాకు భిన్నముగ లేదా? స్థిర పరిష్కార ప్రతిపాదనల తిరస్కరించియు లీగు తాత్కాలిక ప్రభుత్వములో చేరకలిగిన కాంగ్రెసు మాత్రము ముందుగ స్థిర పరిష్కార ప్రతిపాదనల నెందుకు అంగీకరింపవలసియుండును..?

సాధ్యమైనంత ప్రాతినిధ్యము గల ప్రభుత్వమును ఏర్పాటు చేయవలెనను సంకల్పముతో కాంగ్రెసు అధ్యక్షుడు జిన్నాగారి నాహ్వానించియుండవచ్చును. రాజప్రతినిధి నెహ్రూగారిని ప్రభుత్వ స్థాపనకు 'ప్రతిపాదనలు' చేయమని కోరినేగాని ప్రభుత్వము నేర్పాటుచేయమని కోరియుండలేదు. కాని రాష్ట్రములందు గవర్నరులు అనుసరించుచున్న పద్ధతికిది ఎక్కువ భిన్నముగ లేదు. శాసన సభలయందలి సభ్యుల విశ్వాసము కలిగి స్థిరమైన మంత్రివర్గము నేర్పాటు చేయగల శక్తి, సామర్థ్యము ఉన్నవారిని గవర్నరు తన మంత్రివర్గ నిర్మాణమున సహాయపడవలసిందిగ కోరుట సంప్రదాయము. ఆ సంప్రదాయమునే రాజప్రతినిధి కూడ అనుసరించిన కేంద్ర శాసనసభ అధిక సంఖ్యాక పక్షమునకు చెందిన శరత్ బోస్ గారిని ఆహ్వానించియుండవలసినది. రాజప్రతినిధి పండిట్ నెహ్రూగారిని, కాంగ్రెస్ అధ్యక్షుని హోదాలోనె ఆహ్వానించినట్లు నెహ్రూగారు జిన్నాగారికి వ్రాసిన లేఖవలన విస్పష్టమైనది. ఈ పద్ధతి జూన్ 16 వ తేదీ ప్రకటనమున కనుగుణముగనే యున్నది. ముస్లింలీగు వారు తమ బొంబయి నిర్ణయమును ఉపసంహరించుకొనక నంతవరకు తాత్కాలిక ప్రభుత్వములో చేరుట కనర్హులనియే భావింపవలసియున్నది.

ముస్లింలీగ్ సహాయనిరాకరణ విధానమును అనుసరించినంత మాత్రమున ప్రభుత్వ నిర్మాణ కార్యక్రమము ఆగిపోదని, ఇతర షరతులు అంగీకారముగ ఉండిన పక్షమున కాంగ్రెస్ తాత్కాలిక ప్రభుత్వమును ఏర్పాటుచేయునని అధ్యక్షుడు జవహరలాల్ నెహ్రూ శుక్రవారమునాడు బాంబయి పత్రికావిలేఖరుల గోష్ఠిలో ప్రకటించెను. ఒక్క ముస్లింలీగ్ తప్ప మిగత అన్నిపక్షములు కాంగ్రెసుతో సహకరించుటకు సిద్ధముగనున్నవని వీరు తెలిపిరి. రాజ్యాంగ పరిషత్తును, తాత్కాలిక ప్రభుత్వమును బహిష్కరించుచు లోగడ గావించిన తీర్మానమును ఉపసంహరించుకొనుచు సిక్కులు తిరిగి రాజ్యాంగ పరిషత్తులో చేరుటకు నిర్ణయించుకొనిరి. ఈ విధముగ మే 16 వ తేదీ ప్రకటనమును అంగీకరించుటవలన సిక్కులకు తాత్కాలికప్రభుత్వమున ప్రాతినిధ్యము లభించినది. తాత్కాలిక ప్రభుత్వమున చేరుట కంగీకరించిన తమ బొంబయి తీర్మానమును ఉపసంహరించుకొనవలసి వచ్చునను సందేహమువల్ల నే జిన్నాగారు కాంగ్రెస్ అధ్యక్షుని ఆహ్వానమును తిరస్కరించియుండవచ్చును.

లీగ్ ప్రతినిధులు రాజ్యాంగ పరిషత్తు సమావేశమునకు హాజరు కాకుండుటకే తీర్మానించిరని సింధుసభ్యులు పరిషత్తు కార్యదర్శికి వ్రాసిన లేఖవల్ల విదితమైనది. లీగ్‌వారు రానందున కేంద్రప్రభుత్వ నిర్మాణము ఆగనట్లే రాజ్యాంగపరిషత్తు వ్యవహారము ఆగదు. కాని త్వరపడి గత మాసాంతమున బొంబయిలో చేసిన తీర్మానమువలన ఏర్పడిన సంకటస్థితినుండి గౌరవముగ బయటపడుటకు వీలు ఏర్పడగ జిన్నాగారు అనాలోచితముగ ఆ యవకాశమును జారవిడచిరి.

పాలస్తీనా, ఈజిప్టు, ట్రాన్సుజార్డాను, మొదలైన ఆరబ్ రాజ్యాల యెడ బ్రిటను అనుసరించుచుండిన అనుకూల వైఖరి చూచి జిన్నాగారు మోసపోయియుండవచ్చును. కాని బ్రిటిషు ప్రధాని అట్లీ మార్చి 15 వ తేదిన కామన్సు సభలో భారత అల్పసంఖ్యాకవర్గముల యెడ తమ వైఖరిని విస్పష్టము చేసిన విమ్మట కూడ జిన్నాగారు పరిస్థితుల సద్వినియోగము చేసుకొనలేకుండుట శోచనీయము. స్వతంత్ర భారత నిర్మాణమున ఇంతవరకు లీగువారు ఎట్టి త్యాగమును చేయలేదు. ఎక్కువ త్యాగము చేయవలసిన అవసరము లేకనే ఫలితము సాధించినందున సమయముకాగా, ఇప్పుడు సహాయనిరాకరణ విధానమును అనుసరించుచుండిరి. అధికారము భారతీయుల పరముగానున్న సమయమున లీగ్‌వారు ప్రతీపవిధానమును అనుసరించుటవలన స్వాతంత్ర్య సంపాదకుల మార్గమున అవరోధములనే కలిగించుచుండిరని చెప్పవలసివచ్చును. పండిట్ నెహ్రూగారు తెలిపినట్లు లీగ్ విధానమువల్ల స్వాతంత్ర్య ప్రాప్తి కొంత ఆలస్యమగునే గాని, అసలు ఆగిపోదు. జిన్నాగారు పరిస్థితుల కొంత వాస్తవిక దృష్టితో పరిశీలించుటవసరము. హిందూ ముస్లిం ప్రతిష్టంభనా పరిష్కారమును గురించి కాంగ్రెసు అధ్యక్షునితో మాట్లాడుటకు తాను సిద్ధముగనున్నామని నెహ్రూగారికి తెలిపిరి. హిందూ ముస్లిం సమస్య, కాంగ్రెస్, లీగ్ సమస్య కాదు. పండిట్ నెహ్రూ తెలిపినట్లు జిన్నాగారు తాత్కాలిక ప్రభుత్వమునందు చేరిన ఈ సమస్యా పరిష్కారము సుకరముకాగలదు. కాని జిన్నాగారికీ సమస్య పరిష్కారమగుట లాభకరంకాదు.

డార్డెనల్స్ జలసంధి

రష్యా కోరికను టర్కీ తిరస్కరించవచ్చు

ఇస్తాన్‌బుల్, ఆగస్టు 14: డార్డెనెల్స్ జలసంధి విషయమై రష్యాకావించిన ప్రతిపాదనలను టర్కీ తిరస్కరిస్తుందని, టర్కీపత్రికలలో ప్రచురింపబడినది. టర్కీప్రభుత్వము రష్యాప్రతిపాదనలను సావధానంగా పరిశీలించినమీదట తన అభిప్రాయాన్ని వ్యక్తంచేస్తుందని ప్రధాన మంత్రి షేకర్ సేమవల్ అసెంబ్లీలో నిన్న చెప్పినట్లుగా అంకారా రేడియో గతరాత్రి ప్రకటించింది.

మళ్లీ పాతసంధిపత్రానికే ప్రాణంపోయడం బదులు ఒకసరి కొత్తసంధిపత్రం వ్రాసుకుందామని 1945, జులై 19 వ తేదీన రష్యాటర్కీ నడిగిందని వెల్లడించి ప్రధాని ఇలా అన్నాడు:—"కాని ఈ విషయమై రాయబారాలు ప్రారంభించడమైనా సాధ్యపడలేదు; ఇది మా ప్రయత్నలోపంవలన మటుకు కాదు."

టర్కీప్రధానిప్రసంగం

లండన్, ఆగస్టు 14: నేడు టర్కీప్రధాని షేకర్, అంకారా రేడియోలో ప్రసంగిస్తూ, టర్కీతన ప్రాదేశిక హక్కులను సంరక్షించుకోడానికి కృతనిశ్చయమైయున్నదని పునరుద్ఘాటించాడు; అయితే మాంట్రే ఒప్పందాన్ని సవరించడం విషయమై రాయబారాలు జరపడానికి టర్కీ కంగీకరిస్తుందనికూడా, ప్రధాని సూచించాడు. కాని, ఒప్పందపత్రంమీద సంతకాలు పెట్టిన మిగతా రాజ్యాలతోకూడా సంప్రతించి అవికూడా అనుమతించిన మీదటనే సవరణలు జరపవలసి ఉంటుందని ప్రధాని వక్కాణించాడు.

రష్యా ప్రతిపాదనను బ్రిటను అంగీకరించదు

లండన్, ఆగస్టు 15: టర్కీ నల్లసముద్రప్రాంత రాజ్యాలూ మాత్రమే డార్డెనెల్సు జలసంధి యాజమాన్యం వహించాలని, రష్యాకావించిన ప్రతిపాదనకు బ్రిటను అంగీకరించదని విదేశాంగ కార్యాలయ ప్రతినిధి ఒకడు నేడు వెల్లడించాడు.

జపాను మినహాగా సంతకంపెట్టిన మిగతా అన్నిరాజ్యాలమొక్కయా అనుమతి లేనిదే, మాంట్రే ఒప్పందాన్ని సవరించడానికి వీల్లేదని, బ్రిటిషుప్రభుత్వము అభిప్రాయము; అని అతడు చెప్పాడు. సంతకంపెట్టిన దేశం కాకపోయినా అమెరికాను ఈ సంప్రతింపులలో పాల్గొనవిన్నవలసి ఉంటుందని అతడు అన్నాడు.

రుమేనియా బల్గేరియాలను పాల్గొనవిన్నవడమా లేదా అన్న విషయమును, సంప్రతింపుల సమయానికి అప్పటికి వాటికుండే హోదానుబట్టి నిర్ణయించవలసి ఉంటుందని చెప్పాడు.

టైరస్సు టెనిస్ డార్డెనెల్సు సమస్య గురించి పారిస్‌లో ఇప్పుడు చర్చించుకుంటూ ఉండవచ్చునని కూడా అతడు వెల్లడించాడు.

లండన్, ఆగస్టు 13: డార్డెనెల్సు జలసంధి సమస్యను మాస్కో చాలా ప్రధానమైన సమస్యగా పరిగణిస్తున్నదనీ, పారిస్ సమావేశం ఎలా పరిణమించేదీ కొంతవరకు ఈ సమస్యా పరిష్కారం మీద ఆధారపడి ఉంటుందనీ, రాయిటర్ విలేఖరి వ్రాస్తున్నాడు.

నెహ్రూ ప్రకటన

(1-వ పేజి తరువాయి)

"తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవలసిందని ఇప్పుడు కాంగ్రెసు రాజప్రతినిధి కోరడంలో కొంత విశేషం ఉంది. రాజప్రతినిధి కొత్త పంథాను అనుసరించాడు. ఇందులో మానసిక సంబంధమైన భేదం ఒకటి ఉంది. ఇదివరకటిలాగా గాక ఇప్పుడు కాంగ్రెస్‌నే ఇతరుల సహకారంతోటే అనుకోండి, యావత్తు ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయమని కోరారు. ఇందుకు బాధ్యత అంతా కాంగ్రెస్‌దే, విజాతీయులు వ్యక్తులను ఎన్నడం తాదిప్పుడు. ఇదంతా మనం ఏదో ఒకవల్లో పడడంలో అంతంకావచ్చు. లేదా మనం పోదల్చుకొన్న మార్గాన ఇది మరికొంతదూరం ముందుకు తీసుకొని పోవచ్చును. దారిలోవచ్చే అడ్డంకులన్నింటినీ తొలగించి వేస్తాం. ఏమైనా మనం చాలా జాగ్రత్తగా ఉండాలి.

"ఈలోపున వీలైనంతమటుకు అందరి సహకారాన్ని, ముఖ్యంగా ముస్లిం లీగ్ సహకారాన్ని ప్రభుత్వ నిర్మాణంలో పొందడం మంచిదని అనుకున్నాం. కాంగ్రెసుకూ, ముస్లింలీగ్‌కూ, దృక్పథంలోనూ, దృష్టిలోనూ, లక్ష్యంలోనూ చాలా తేడాలు ఉన్నాయి. ఆతేడాలన్నీ అకస్మాత్తుగా ఒక్కసారిగా అంతరించిపోతాయనుకొనడం పొరబాటు. భేదాలున్నా ఒకరితోఒకరు సహకారం చేయడం సాధ్యమనీ, ఆసహకారంవల్ల ఆభేధాలుతొలగిపోవచ్చుననీ మేం ఆశించాం."

జిన్నాకూ, తనకూ జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను గురించీ జిన్నాతో నిన్న జరిపిన సంప్రతింపుల గురించీ నెహ్రూ ఇలా చెప్పాడు:

"ఎప్పటిలాగానే ఇప్పుడూ మేం చాలా ఖులాసాగానే మాట్లాడుకున్నాం. జిన్నాగారు ముస్లిం లీగ్ వాదమును చెప్పారు. ఇది అందరికీ బాగా తెలిసిందే. అయినా సంగ్రహంగా చెప్తాను. ఆయన రెండు పక్షకాలనూ విమర్శించాడు. కాంగ్రెసు లోగడ అనుసరించిన వైఖరికీ మొన్నటివరకు తీర్మానానికీ ఆటే పెద్ద తేడా ఏమీలేదన్నాడు. అది నిజమేకావచ్చు. నిన్నటి మా సమావేశం కాంగ్రెసునూ లీగునూ రాజకీయంగా దగ్గరసాతీసుకురాలేకపోయినందుకు విచారిస్తున్నాను.

"ఇప్పుడు నేను ఇంక ఎక్కువ విశేషంఏమీ చెప్పలేను. రేపు నేను ఢిల్లీ వెళుతున్నాను. రాజప్రతినిధిని కలుసుకొని నేను ఆయనతో తాత్కాలిక ప్రభుత్వ నిర్మాణం గురించి ఇంకా వివరాలు చర్చిస్తాను. ప్రతిపాదనలుచేయడానికి అంగీకరించడంతో మావిూద కొన్నిబాధ్యతలు పడినవి. అది మమ్మల్ని చాలా ముందుకు తీసుకుపోతుంది. ఈ నిర్ణయం ఫలితాలు రకరకాలుగా ఉండవచ్చు. కనుక అన్నీ ఆలోచించే, బాధ్యతల గ్రహించే మేమీ నిర్ణయం చేసాంగాని ఏదో ఆపాంవాషీగా చేయలేదు.

"తాత్కాలిక ప్రభుత్వ నిర్మాణంవిషయంలో ఇంక ఎలాంటి అవరోధాలూ ఉండవని కొందరనుకుంటున్నారు. అలా కాదు. ఇంకా అధిగమింపవలసిన అవరోధాలు చాలాఉన్నాయి. ప్రభుత్వం త్వరగా ఏర్పడవచ్చు లేదా ఏవైనా ఇబ్బందులూ కలుగవచ్చు."

ఈ తాత్కాలిక ప్రభుత్వం కేవలం రాజప్రతినిధి కార్యవర్గంకాదనీ, స్వతంత్ర భారతప్రభుత్వమేననీ నెహ్రూ ఒక విలేఖరి ప్రశ్నకు సమాధానంగా చెప్పాడు.

శాస్త్రరీత్యా, చట్ట ప్రకారం రాజప్రతినిధి స్థాయిలోనూ మీ మార్పు ఉండదనీ, కాని ఆచరణలో మాత్రం బ్రిటన్‌లో రాజు ఉన్నట్లు ఉంటాడని తాను విశ్వసిస్తున్నట్లు పండితుడు ప్రకటించాడు. అలాగాక రాజప్రతినిధి తన వీటో అధికారాన్ని ఉపయోగిస్తే చాలా చిక్కులు ఏర్పడగలవనీ, అసలు ఆయన ఆ అధికారాన్ని ప్రయోగింప వీలుగాదనీ అన్నాడు.

అసెంబ్లీ నిరాకరించిన బిల్లులను సర్టిఫై చేయడం అనేది సంభవంగాదనీ, అసెంబ్లీ విశ్వాసాన్ని పొందలేని ప్రభుత్వం పోవాల్సిందే అని మరోప్రశ్నకు జవాబుగా చెప్పాడు. ఇప్పుడేర్పడే ప్రభుత్వం శాసనసభ విశ్వాసం కలిగే ఉంటుందని చెప్పారు. అసలు ఈ తాత్కాలిక ప్రభుత్వం అసెంబ్లీకి భాధ్యత కలిగి ఉండాలని హెచ్చరించాడు. ఇప్పుడేర్పడబోయే తాత్కాలిక ప్రభుత్వం వెనుకటి దానికంటే పూర్తిగా భిన్నంగా ఉంటుందనీ, జాతీయ, అంతర్జాతీయ సమస్యలన్నింటినీ ఒక ప్రత్యేక దృష్టితో పరిశీలించి పరిష్కరించడమువుతుందన్నారు. అలా చేయడంలో బ్రిటిషు అధికారంతోటే సంఘర్షణ ఏర్పడవచ్చుననీ సూచించారు. ఈ విషయమై ఇప్పట్లో ఇదమిత్థమని ఎవరూ ఏమీ చెప్పలేరన్నారు.

కాంగ్రెసు లీగ్ లేకుండా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తే, లీగువారు ప్రత్యక్ష పోరాటం ప్రారంభించినప్పుడు లీగును అణచివేయడానికి కాంగ్రెసు ఉపయోగపడవలసి రాదా అని ఒకరు అడిగారు.

"లీగ్ ప్రత్యక్ష ప్రక్షుభిత ప్రారంభిస్తే గవర్నమెంటు లీగ్‌తో సమాధానానికైనా రావాలి. లేదా ఎదిరించనన్నా ఎదిరించాలి. ప్రభుత్వం బలంగాఉంటే ప్రత్యక్షపోరాటం నిప్పులాగా జవమై ముగిసిపోతుంది. లేక ప్రభుత్వం బలహీనంగాఉంటే ప్రత్యక్షపోరాటం నిలబడుతుంది; ప్రభుత్వం పోతుంది" అని బదులు చెప్పారు.

సంస్థానాలసంగతి చెప్తూ బ్రిటిషుఇండియాకూ, స్వదేశ సంస్థానాలకూ కలసిఉండే విషయాల్లో తప్పతాత్కాలిక ప్రభుత్వానికి సంస్థానాలతో ఎలాంటి సంబంధం ఉండదన్నారు. కాని సంస్థానాల్లో ప్రత్యక్షంగా ప్రజాస్వామిక పద్ధతి ఏర్పడాలని ఈ ప్రభుత్వం వాంఛిస్తుంది. అని పరిణామానికి దోహదం చేస్తుంది అని అన్నారు.

కార్యవర్గం నిర్ణయం చాలా ప్రధానమైందంటూ పరిస్థితులగతిలో అదిఅని. వార్య మైనదేమో అని చెప్పి ఇలా వివరించారు.

"కాంగ్రెసు దృష్ట్యా ఇది చాలా కొత్తదని చెప్పాలి. మామూలుగా అయితే కాంగ్రెస్ కార్యవర్గం అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆమోదాన్ని పొందిగాని ఇలా చేయడానికి వీలుండేదికాదు. ఇప్పటికైనా అంత్య నిర్ణయం ఆ కమిటీ చేయవలసిఉంది. మూర్ణయాన్ని వారామోదించాలి. కాని దేశంలోనూ ప్రపంచం ఇతర ప్రాంతాల్లో నూబించే సంఘటనలను గమనించి నిర్ణయాన్ని వాయిదా వేయడం భావ్యంకాదను కున్నాం.

"తాత్కాలిక ప్రభుత్వ నిర్మాణబాధ్యతను అంగీకరించినందున కాంగ్రెస్ సంస్థలోనే కొన్ని మార్పులు జరుగవలసి ఉంటుంది. వీటి విషయమైఆలోచించాంగాని ఒకనిర్ణయానికిరాలేదు. రాజప్రతినిధిఆహ్వానం ఫలితం చివరకు ఎలా ఉంటుందో, తెలియనందుననే, ఈ విషయమై ఒకనిర్ణయానికి మేం రాలేదు. అసలు ఆ మాటకు వస్తే రాజప్రతినిధికి చేయవలసిన ప్రతిపాదనల గురించికూడా కార్యవర్గం ఒక నిర్ణయానికి రాలేదు. కాంగ్రెసుప్రభుత్వాధికారాన్ని స్వీకరించడం ఇదే మొదలు గనుక, కాంగ్రెసుకార్యవర్గ సభ్యులకూ ఈ ప్రభుత్వానికీ ఎలాంటి సంబంధం ఉండాలి? కార్యవర్గసభ్యులుగా ఉంటూ "ప్రభుత్వోద్యోగు"లుగా ఉండవచ్చా? ఈ విషయాలన్నీ తేలాల్సి ఉన్నాయి. కార్యవర్గం వీటన్నింటి విషయంలో ఒక అభిప్రాయానికి వచ్చింది. ముందుముందు పరిస్థితులు ఎలా ఉన్నా కాంగ్రెసుసంఘంబలంగా ఉండాలనే మేం భావిస్తున్నాం. మా బలానికి ఆధారం కాంగ్రెసు కనుక కాంగ్రెసును బలపర్చి, విస్తరింపచేసి, పోరాటం అవసరమైనప్పుడు, ప్రారంభించగల స్థితిలో కాంగ్రెసును ఉంచాలి. ప్రభుత్వ వ్యవహారాలను విచారిస్తున్నప్పుడు కాంగ్రెసుపై వీటిపరిణామం ఎలావుంటుందో చూడాలి. ఈ మార్పు చెందుతూ ఉన్న పరిస్థితుల కనుగుణంగా కాంగ్రెసు సంఘం అభివృద్ధి ఎలా ఉండాలో విచారించాల్సి ఉంది. కాంగ్రెసు తన విప్లవశక్తిని నిలుపుకొనవలసి ఉంది. ఆ దృక్పథంలో మార్పు రాలేదు. ఏదోపైన కొద్ది మార్పులు జరిగినందువల్ల ప్రయోజనం లేదు. మరికొన్ని ఇతర చిన్న, పెద్ద మార్పుల కది ప్రారంభఘట్టం కావచ్చు. రాజప్రతినిధి ఆహ్వానాన్ని ఈ దృష్టితోనే పరిశీలించి, అంగీకరిద్దామనే ధోరణిలో చర్చించాం. పెద్దమార్పులు తరువాత రావాలి. ఒక పరిణామంలో తాత్కాలిక ప్రభుత్వం, రాజ్యాంగపరిషత్తు ఒకటి రెండు దశలుమాత్రమే. అవి మనలను మన జారిన ముందుకు తీసుకుపోగలవనుకొంటే వాటిని అంగీకరిస్తాం. లేక అవి మన దారిలో అడ్డంగాఉన్నాయని అనుకుంటే వాటిని తప్పించుకు పోతాం. భారత దేశంలో ప్రధానమైనమార్పులు తీసుకురావడానికి వీలుకలిగించునట్టి మార్గాన రాజ్యాంగపరిషత్తు, తాత్కాలికప్రభుత్వం ముందుకు తీసుకుపోతుందనే అభిప్రాయంతోటే, నమ్మకంతోటే వాటిని అంగీకరించాం.

"ఇలా ముందుకు సాగదల్చుకున్నప్పుడు వీలైనంతమంది సహకారాన్ని సంపాదించడానికి ప్రయత్నం చేయాలి. ఇటీవల కొన్ని దౌర్జన్యభావపూరిత ప్రకటనలు వెలువడినవి. కాంగ్రెసును బెదిరిస్తుకూడా కొన్నిప్రకటనలు వెలువడినవి. అయినప్పటికి అందరి సహకారాన్ని, ముస్లింలీగ్ నుండేగాక తదితరులనుండీ సహకారాన్ని పొందడానికి ప్రయత్నించడం మావిధిగా మేం భావించాం. ఆ మాదిరి సహకారాన్నివ్వ, లీగ్ తప్ప మిగతా వర్గాలన్నీ సిద్ధంగా ఉన్నాయి. లీగ్ వైఖరి సంతాపకరంగా ఉంది."

దేశంలో వ్యాపించిన సమ్మెలు గురించి చెప్తూ, పరిస్థితులను ఎదుర్కొనుటకు వేగిరం సిద్ధం కావాలనీ లేకుంటే సర్వనాశనాన్ని ఎదుర్కొనవలసి వస్తుందనీ చెప్పారు.

మదరాస్ అసెంబ్లీ

అడవిశాఖ గ్రాంటుపై చర్చ

గ్రామోద్యోగుల గూర్చి ప్రశ్నలు

మదరాసు, ఆగస్టు 16: మదరాసు అసెంబ్లీకి నేడు ముస్లిము సభ్యులెవ్వరు రాలేదు. వ్యవసాయపు నూతులకు ధన సహాయం గూర్చి, గ్రామోద్యోగుల విన్నపాల గూర్చి ప్రశ్నలకు రివెన్యూ మంత్రిగారు జవాబు చెప్పిరి. రెండే ప్రశ్నలు కార్యక్రమమునందుండెను. ఆటవికశాఖ మంత్రి రానందున, రివెన్యూమంత్రిగారే ఆ డిమాండుపై విమర్శకు జవాబు చెప్పిరి.

ప్రభుత్వంవారి ధనసహాయంతో ఎన్ని వ్యవసాయపు నూతులు త్రవ్విరని ఎ. బి. షెట్టిగారడుగ మంత్రి కరుంతుగారు ఆ స్కీము వివరాలన్ని యిట్లు తెలిపిరి:—

1944 లో మొదటి స్కీము కొన్ని జిల్లాలకును, 1946 ఫిబ్రవరిలో అన్ని జిల్లాలకు, రెండోస్కీము 46 జూను లో దత్తమండలాలకు మాత్రం, మూడోస్కీము అమలుజరిపితిమి. మొదటిస్కీము ప్రకారం 46 మార్చి ఆఖరికి 65 నూతులు త్రొత్తని త్రవ్విరి. 2 వ స్కీము ప్రకారం జూను ఆఖరుకి 3177 త్రొత్త నూతులు త్రవ్విరి. 41,365 యింకను త్రవ్వుచున్నారు. 1797 ప్రాంతవి మరమ్మత్తయినవి, 15,756 అగుచున్నవి. 3 వ దత్తమండలాల స్కీము యిటీవలనే ప్రారంభింపబడినది. మొదటి రెండు స్కీములు నిలచిపోయినవి. త్రొత్తగ గ్రాంటు లివ్వడం లేదు. ఇకముందు రెండేండ్ల వరకు వేరొక ధనసహాయం స్కీము అమలుజరుపవలెనా అంటే ఆలోచించుచున్నామనిరి. దత్తమండలాల స్కీము 1947 జూను 30 వరకు అమలునందుండును జిల్లావారీగా నూతుల సంఖ్య జాబితా సభ్యులకు అందజేతుమనిరి.

గొట్టాంనూతులు వ్యవసాయానికి ఉపయోగ పడవేమోనని వేరొకరి ప్రశ్నకు బదులుగ చెప్పిరి. దత్తమండలాలలో నూతులు త్రవ్వు ఖర్చు ఎక్కువకనక ధనసహాయం రూ 320 నుండి 500 వరకు పెంచితిమనియు, యింకను పెంచ వీలు లేదనియు మంత్రిగారు తెలిపిరి.

ఇపుడు త్రవ్విననూతులకే తిరిగి మరమ్మత్తు ఖర్చు లివ్వరుగదాయని ఫరాలిగారడుగ యివ్వనిరి. ఈ నూతులను వ్యవసాయానికే ఉపయోగించాలని షరతు పైనే ధనసహాయం చేస్తున్నామని ఎన్. ఎస్. వరదాచారిగారికి బదులుచెప్పిరి.

గ్రామోద్యోగులు

గ్రామోద్యోగుల జీతాలను ఎక్కువ జేయుటగూర్చి వచ్చిన కొన్ని విన్నపాలను గూర్చి ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారనియు, వంశపారంపర్య హక్కు తొలగించుటగూర్చి ప్రస్తుతం ఆలోచించుట లేదనియు దొరయిరాజ పాండ్యనుగారి ప్రశ్నకు బదులుగ కరంతుగారు తెలిపిరి.

గ్రామోద్యోగులకు వంశపారంపర్యంగ హక్కుండబట్టే సమర్థులు వస్తున్నారు గదాయని కాశేశ్వరరావుగారు సూచింపగ, మంత్రిగారు తా మంగీకరించ మనిరి.

గ్రామోద్యోగులు కూడ సమ్మెకట్టక పూర్వమే వారి జీతాల వృద్ధిగూర్చి పూర్తి చేయుదురా, ఎన్నిసెలలు పట్టును అని పి. వెంకటేశ్వర్లుగారడుగ, ఎన్నోసెలలు పట్టవని మంత్రిగారనిరి.

గ్రామ రిపబ్లికు చట్టము ఆలోచనలో నుండికదా గ్రామోద్యోగులను అందరికీంచుటగూర్చి యోచింప ఒక విచారణ సంఘాన్ని నియమించెదరా యని కల్లూరి సుబ్బరావుగారడుగ ఆ విషయంకూడ ఆలోచిస్తామనిరి.

వంశ పారంపర్యం హక్కు తొలగించినచో ఉద్యోగుల సమర్థత చెడదాయని వేరొక సభ్యుడడుగ "ఆ హక్కు తొలగించినచో గ్రామోద్యోగుల సంఖ్య తగ్గవ సమర్థత యెక్కువగునని మంత్రిగారనిరి.

గ్రామోద్యోగులు గౌరవోద్యోగులు వంశపారంపర్యం హక్కుగలవారుగా నిపుడు ఎంచబడుచున్నారు. వారికి నిండుజీతాలు గల ఉద్యోగులుగ నెంచబడవలెనన్నచో వంశపారంపర్యం హక్కు వదలుకోవాలని మంత్రిగారు సూచించిరి.

గ్రాంటులపై చర్చ

పి. వెంకటేశ్వర్లుగారు కోతి ప్రతిపాదన బలపరచుచు, అడవిశాఖ ఉన్నతోద్యోగులకు వేలకొద్ది జీతాలు యిచ్చి, దిగువ తరగతివారికి చాలతక్కువ యిస్తున్నారనియు, వారు సమ్మెకట్టే లోపుగానే జీతాలుపెంచి, కనీస వేతన నిర్ణయం చేయాలనియు చెప్పిరి. సమ్మెలకు తక్కువ జీతాలే కారణమనియు, ప్రస్తుతం ఆంధ్రదేశంలో సమ్మెలు జరిగి పోలీసులు దౌర్జన్యంగా కార్మికులను కొడుతున్నారనియు విపులంగా చెప్పసాగిరి.

స్పీకరు సభ్యుడు రెండుసార్లు మందలించి, అడవిశాఖ గూర్చి మాట్లాడాలిగాని, పోలీసు గూర్చి కూడదని చెప్పిరి. అడవులలో కమ్యూనిస్టులు లేరని కళా వెంకట్రావుగారనిరి.

అడవులను బాగుగా వినియోగించుకొని కట్టెల కరవుపోగొట్టాలనియు, గ్రామస్థులకు పశువులకు మేత సౌకర్యాలు యివ్వాలనియు వెంకటేశ్వర్లుగారు సూచించిరి.

ఎ. బి. షెట్టిగారు మన రాష్ట్రంలో 15% నేల అడవులలో గలదనియు, ప్రయివేటు అడవులనుగూడ ఉపయోగించుటకు ప్రభుత్వంవారు తీసుకోడం మంచిదని సూచించిరి. గ్రామవాసులకు, వ్యవసాయదారులకు ఉపయుక్తంగా నుండుటకు గ్రామాలచేరువ అడవులు పెంచాలనిరి. వ్యవసాయభూములకు చేరువగనున్న రిజర్వు అడవులందు కొంతమేర ఎరువులకు మేతకు విడిచిపెట్టాలనిరి.

వి. వి. మునుస్వామిపిళ్లైగారు గ్రాంటును బలపరచుచు ఆడవీ ప్రాంతాలలో మలేరియా నివారణకు యెక్కువ శ్రద్ధవహించాలని సూచించిరి.

పి. నటేశనుగారు కోతను బలపరచుచు, విద్యుచ్ఛక్తి రవాణాకు తీగలకు కావలసిన స్థంభాలకు చబుకు స్థంభాలు అనుమందుతో ఊరవేసి వాడుకచేసినచో, గ్రామాలకు ఎలక్ట్రిసిటీ సులభంగా పంపవచ్చునియు, ఇంగ్లాండులో, సం॥ రాష్ట్రాలలో, తిరువాంకూరులో అట్లా చేస్తున్నారనియు చెప్పిరి. విద్యుచ్ఛక్తి సప్లయిలో 75% ఖర్చు రవాణా ఖర్చుల క్రిందనే పోతున్నదనియు, యిపుడు ప్రభుత్వంవారు కర్రస్థంభాలనే యిండుకు వాడుకచేయాలనియు కోరిరి. యూకూబు హుస్సేనుగారు మంత్రిగ నున్నపుడు యీ ప్రయత్నం చేసిరని తెలిపిరి. నేడు ఇనుము చాల ప్రియంగానుంది కనుక కర్రస్థంభాలే ఉపయోగించుటవసరమనిరి.

ఎ. కాశేశ్వరరావుగారు, అగ్రహారాలు జమీందారి గ్రామాలలో రయితులకు అడవుల సౌకర్యం లేదనియు, పశుమేతకుగాని కలపకుగాని అడవులను ఉపయోగించకుండా భూస్వాములు అడ్డుచున్నారనియు, వారే అడవులలో తరుఖని జసంపదలంతకు తామే హక్కుదారులమని రయితులకేమి యివ్వకున్నారనిరి. కనుక రయితులకు ప్రభుత్వానికి మధ్య అడ్డుగానున్న అగ్రహారందారులు జమీందారులు, మిగిలిన వారందరిని తొలగించాలనిరి.

ఎం. బాపినీడుగారు గ్రాంటును బలపరచుచు, దేశసౌభాగ్యసంతతియు

అమ్మకము

కర్నూలుజిల్లా, నంద్యాల తాలూకాలో పొగాకుతోట సుమారు 10 యెకరములుగలది అమ్మబడును. మీ ఆధరులను పంపుడు. వివరములకు:

The Secretary, Y. M. C. A.,
5, Russell Street, Calcutta.

నోటీసు

మద్రాసు స్మాల్ కాజ్ కోర్టు
దావా నెం. 1417 ఆఫ్ 1946

వాది: కే. ఏ. పళనిసామినెట్టి.

ప్రతివాదులు: ఏ. వెంకటరమణయ్య అండ్ సన్స్, అనకాపల్లి, విశాఖపట్టణం జిల్లా

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా, రు 283-11-6లు రాబట్టుకొనుటకు ప్రతివాదిమీద వాది తెచ్చిన పైదావా 24-8-1946 శనివారము వుదయము 10-45 గం.లకు ప్యూనిజడ్జిగారియెదుట విచారణకై వాయిదా వేయబడినది.

మద్రాసు, 15-8-46. } ఏ. సహస్రనామం, వాదితరపు కౌన్సిల్.

నోటీసు

మద్రాసు స్మాలుకాజుకోర్టు
దావా నెం. 1758 ఆఫ్ 1946

వాది: టి. పి. ఎస్. మణి

ప్రతివాదులు: 1 రాజా ఎస్. గురురాజాచార్య, 2 శ్రీ రాఘవేంద్రస్వామి మఠం తరఫున మేనేజరు.

వెండివస్తువుల విలువ రు 615-9-0 లు ఖర్చులతో రాబట్టుకొనుటకు వాది నీపైన తెచ్చిన సదరు దావా 19-8-46 వుదయము 10-45 గంటలకు చీఫ్ జడ్జిగారి యెదుట విచారణకై వాయిదా వేయబడినది. ఆరోజు నీవు హాజరు కాని యెడల నీ పరోక్షమున దావా విచారింపబడును.

కే. ఎస్. నారాయణ అయ్యర్,
వాదితరపు అడ్వొకేటు.
49, లాచేంబర్సు, హైకోర్టు, మదరాసు.

CATARACT

Try Degon's "EYE-CURE" (Regd a guaranteed specific for CATARACT and all other eye-troubles. No risk. Thousands cured without operation. Safe, sure, worlds wide reputed and tested. Success guaranteed Particulars free Price Re. 3/- postage A. 12 Kamala Works, (A. P.) Panchpota, Bengal.

టెండరు నోటీసు

విశాఖపట్నంజిల్లాబోర్డు సెంట్రలు ఆయుర్వేదిక్ ఫార్మసీకొరకు ముడిపదార్థములు మొదలగునవి 46-47 వ సంవత్సరమునకు సప్లయిచేయుటకు తే 30-8-46 ది పగలు 8 గంటలవరకూ సీల్డు టెండరులు తీసికొందురు. టెండరులకు కావలసిన షరతులన్నియు విశాఖపట్నం జిల్లాబోర్డు ప్రెసిడెంటువారికి వ్రాసి తెప్పించుకొనవచ్చును.

ప్రెసిడెంటు, డిస్ట్రిక్టుబోర్డు.

అమ్మకము

ఒక 3 టన్నుల చెవ్రలెట్ లారీ 1942 మాడల్. రీకండిషన్‌చేసి రిపేరుకాబడినది అమ్మబడును. ఇప్పుడు మంచిస్థితిలోవున్నది. 6 సివిలియన్ టైర్లు కలవు. ఖరీదు రు 8282/- నికరం. పూర్తిమొత్తం చెల్లించేవద్దతిని వెంటనే డెలివరీ చేయబడును. తనిఖీకి బేరమునకు ఉదయం 10 మొ॥ 12 గం.ల వరకు సా. 4 మొ॥ 5 గం.ల వరకు దిగువవారిని చూడవచ్చును.

ఎం. వి. షా C/o కుప్పురావు ఆటో సర్వీసు, 53, జనరల్ పాటర్సురోడ్, మద్రాసు.

కడుపునొప్పులకు కడుపులోని జబ్బులకు
'హింగులేహ్యము'
వాడుడు. ఖరీదు బుడ్డి రు 2/-
'ద్రాక్షాదిలేహ్యం'
దీర్ఘకాలమునుండివున్న విరేచనబద్ధకమును పోగొట్టును. రక్తమును శుభ్రపరచును. 15తులాలు రు 1-10; 30 తులాలు 3/-లు.
ప్రతి మందు దుకాణములో దొరకును.
Manufactured by:-
The Madras Ayurvedic Pharmacy Ltd.,
Post Box No. 151, Madras.
Sole Agents:-
Sri Hanuman Trading Co.,
292, Esplanade, Madras.
ప్రతి పట్టణములో రోజంట్లు కావలెను.

కుష్ఠు, బొల్లి
వగైరా మేహమచ్చలు, పెగ, నవాయి వ్యాధులకు. గ్యారంటీ చికిత్స: క్యాబలాగు ఔషధము. జి. వి రెడ్డి, ప్రొప్రయిటరు, జి. రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

పీడితజాతుల స్వాతంత్ర్యమునకై ఆమె పోరాడినది చూడండి.



ప్రభాత్ లో
మద్రాసు - 7 వ వారము
బెంగుళూరు. 8-వ వారము
నైనాకు కాంగ్రెస్ మెడికల్ మిషన్ అనే దానిపైన ఆధారపడిన కథ.

బెంగాల్ నాగపూర్ రైల్వే

బహిరంగప్రకటన

1. విశాఖపట్నము టౌనునుండి, రాయపూరువరకు, 1946ఆగస్టు 20 వ తేదీ మంగళవారమునుండి, రెండవ ప్యాసెంజరు ట్రెయిను తిరిగి నడుపబడును.

2. ఆనాటినుంచి, లైనులోని ఈ సెక్షనుకు సంబంధించిన కోచింగ్ సర్వీసుల రాకపోకలు యీ క్రింది విధముగానుండును.

టౌన్ సర్వీసులు		105 డౌను	45 డౌను
విశాఖపట్టణము టౌను	పోక	04-25	16-05
రాయపూర్	రాక	21-52	08-42

అప్ సర్వీసులు		106 అప్	46 అప్
రాయపూర్	పోక	08-00	19-00
విశాఖపట్టణం టౌను	రాక	23-08	11-12

3. నెం. 105 డౌను, 106 అప్ విశాఖపట్టణము టౌన్ రాయపూరుల మధ్య అన్నిస్టేషనులలోను ఆగును.

4. 45 డౌన్, 46 అప్ యీ క్రింది స్టేషనులలోనే ఆగవు.

1, హరిశంకర్ రోడ్డు	5. తేరువలి
2. మూరిబహాల్	6. సింగపూర్ రోడ్డు
3. దూప్రా రోడ్డు	7. జెమాదిపేట
4. డోయికల్లు	8. గుమడ

ఈ రెండు రైళ్లు కోమఖన్ స్టేషన్ తప్ప మిగిలిన ఏ ప్యాసెంజర్ హాల్టులవద్దను ఆగవు.

బి. యస్. రైల్వే హౌస్,
నాగ్పూర్.
6—8—1946.
} ట్రాఫిక్ సూపరింటెండెంట్ మానేజరు.

ప్రభుత్వ మద్యనిషేధ విధానం

విమర్శలకు మంత్రుల సమాధానం

మద్రాసు అసెంబ్లీ సమావేశం

చెన్నపురి, ఆగస్టు 15: నేడు మద్రాసు అసెంబ్లీలో ఎక్సయిజు, స్టాంపుల డిమాండ్లపై చర్చ జరిగింది. రెండు డిమాండ్లూ ఆమోదింపబడినవి. ప్రభుత్వ మద్యనిషేధ విధానంగురించిన విమర్శలకు ప్రధాని, మంత్రి కోటి రెడ్డిగార్లు సమాధానం చెప్పారు.

ఉదయం నుండి ఫలహారాలకు సభ వాయిదా పడేవరకూ జరిపినచర్చ నిన్నను ప్రకటింపబడింది. అనంతరం చర్చను ఇచట ప్రకటించడమైనది.

ఫలహారానంతరం సభ సమావేశమైనపుడు హోమ్ యస్ టౌనుగారు ప్రసంగిస్తూ యీల్లా నుడివారు. మద్యనిషేధం తప్పక విఫలమునని నా సంశయము. మంత్రివర్గంవారు తలపెట్టిన కొన్ని జిల్లాల్లో నైనా ఆ యత్నం ఫలిస్తే మాసంఘానికి సంతోషమగును. బీద కార్మికులు మాత్రమే త్రాగే అలవాటు కలవారని అనడం సరికాదు. వారిలో అనేకులు త్రాగుబోతులు కారనేసంగతి నాకు స్వయంగా తెలుసు. ఉత్తరఆర్కాడులో చెనుక మద్యనిషేధం జయప్రదంకాలేదు. గనుక జనులకు త్రాగుడువల్ల కలిగే సాధకబాధకాలను తెలిసేట్టు ప్రచారంచేసి దురభ్యాసాన్ని మాన్పించడమే మంచిమార్గంగాని మద్యనిషేధంవల్ల సాగేపనికాదు.

డి. యస్ రామచంద్రరావు

డా॥ డి. యస్ రామచంద్రరావుగారు కోత తీర్మానమును ఎదిరిస్తూ ప్రపంచంలో ఎక్కడైనా మద్యనిషేధం ఫలప్రదమైతే అట్టిది ఇండియాలోనే జరగాలనీ మద్యనిషేధం విషయంలో ఇండియా యితర దేశాలకు ఆదర్శం కాగలదనీ నుడివారు.

శ్రీ యస్. యస్. వరదాచారిగారు పూర్ణ మద్యనిషేధం కావాలన్నారు. రివిన్యూ రిజర్వులను యుద్ధానంతర కార్యాలకే వినియోగించాలని కొందరన్నారు. ఆహారానికి 10 కోట్లు ఖర్చుచేస్తున్నారు. అది యుద్ధానంతర కార్యక్రమం అవుతుందాకా ప్రజలను తాగించి ఆదాయంతో పరిపాలన ఒకక్షణమైనా జరుగకూడదు. అందుకు 10 కోట్లయినా 15 కోట్లయినా ఖర్చుచేయాల్సిందే. పూర్ణ మద్యనిషేధం పెట్టకుండా కొత్తపన్నులు వేస్తే అందుకు నేను బాధ్యుణ్ణికాను.

హమీద్ ఖాన్:-అది తిరుగుబాటు.

శ్రీ వరదాచారి:-అది తిరుగుబాటు కానేరదు. ప్రజలదగ్గరనుంచి అన్యాయంగా పుచ్చుకున్న డబ్బును ప్రజలకే ఇవ్వాలని నేను కోరుచున్నాను.

సర్వతోముఖాభ్యుదయం

శ్రీ గరిమెళ్ల కుమారస్వామిగారు ఇల్లా చెప్పారు:—ప్రధాని 8 జిల్లాలలో మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టడం శుభమైన సంగతి. సంపూర్ణ మద్యనిషేధాన్ని ఒక్కదమ్ములో పెట్టేయ్యమని విమర్శించేవారికి పరిపాలనలో ఉన్న ఇబ్బందులు తెలిసినట్లు లేదు. ఏదో ఉత్సాహం కొద్దిచెబితే కాదు. సాధ్యాసాధ్యాలు యోచించాలి. ప్రధాని బడ్జెటు రాష్ట్రమంతటా సర్వాత్మనా ప్రజ హర్షించింది. ఉన్నదంతా, వచ్చేదంతా ఒక్క మద్యనిషేధం కోసమే పెట్టేస్తే వైద్యసౌకర్యాలేమికావాలి? విద్య ఏమికావాలి? గ్రామోద్ధరణ మేమి కావాలి? స్త్రీమనివారణ మేమి కావాలి అందువల్ల వీటన్నిటికి ఏర్పాట్లు చూసుకుంటూ 8 జిల్లాల్లో మద్యనిషేధాన్ని పెట్టినందుకు, కాంగ్రెసు పార్టీవారందరే కాదు, ప్రతిపక్షంవారు గూడా ప్రధానిని పొగడి తీరవలసిందే. మూడేళ్లలో దీన్ని ముగిస్తామనటం శ్లేషుగ్గాఉంది. ఈ లోపున మంచి ప్రచారం జరగాల్సి ఉంది. శాసనసభ్యులంతా గ్రామాలకు పోయి అందుకు తగిన ప్రచారం చేస్తారని ఆశిస్తున్నాను.

ఎస్. గోవిందస్వామిగారు మద్య నిషేధాన్ని క్రమక్రమంగా అమలు చెయ్యనిశ్చయించినందుకు మంత్రివర్గాన్ని అభినందించారు.

వ్యక్తి స్వాతంత్ర్యానికి అడ్డుకాదు

శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు ఇల్లా చెప్పారు:—8 జిల్లాలలో మద్య నిషేధాన్ని అమలు చేస్తున్నందుకు మంత్రివర్గాన్ని నేను అభినందిస్తున్నారు. అయితే రాష్ట్రమంతటా మద్యనిషేధం పెట్టి అమలు చెయ్యటంకన్న కొంతభాగంలో పెట్టి తుద నెగ్గించడం కష్టతరమని చెబుతున్నాను. మద్యనిషేధం పెట్టి వ్యక్తి స్వాతంత్ర్యాన్ని అరికట్టవద్దని కొందరు అన్నారు. ఏదైనా సంఘ సంస్కరణ అవసరమైనపుడు ప్రతి సంస్కరణలోనూ గూడా కొంతవరకు వ్యక్తి స్వాతంత్ర్యానికి భంగం వస్తుంది. ఉన్నతమైన సంఘశ్రేయంకోసం వ్యక్తి స్వాతంత్ర్యం కొంత దెబ్బతినటం, సహజం, న్యాయం, యుక్తంగూడా. భారత దేశంలో ప్రతివారూ జాతి మతభేదాలు లేకుండా మద్యనిషేధం- పూర్ణ మద్యనిషేధం- కావాలంటున్నారు. ఇటువంటి సమయంలో ఇల్లాంటి కుశంకలకు తావులేదు. భారతకోటి అభ్యున్నతి నందటానికి ఆర్థికోన్నతి గాంచటానికి మద్యనిషేధంకన్న ఉన్నత సాధనలేదు. అన్నంకోసం మలమల మాడే జనాన్ని ఈ విషంపుచ్చుకోమనటం సబబుకాదు. ఈ ఉద్యమం రాష్ట్రమంతటా దిగ్విజయమయ్యేందుకు తగిన చర్యలన్నీ తీసుకోవలసిందని మంత్రివర్గాన్ని కోరుతున్నాను.

ఎవరు ప్రతిపక్షులు!

డా॥ శామ్యూల్ గారు ఇల్లా మాట్లాడారు:—ప్రభుత్వ మద్యనిషేధ విధానాన్ని నేను బలపరుస్తున్నాను. ప్రతిపక్షంవారికన్న మంత్రివర్గ పక్షమువారే పూర్ణ మద్యనిషేధంకోసం ప్రభుత్వంవారి నింతదుయ్యబట్టుకోవడం నాకు ఆశ్చర్యం కలిగిస్తోంది (నవ్వు). దీన్ని అమలు చెయ్యడంలో ఎన్ని అవస్థలుపడాలో కడపజిల్లా అనుభవంతో నేను ఎరుగుదును. అన్ని జిల్లాలలోనూ ఒక్కసారిపెట్టడం సాధ్యం కాదు. క్రమంగా అమలుచెయ్యడంలోనే క్షేమం ఉన్నది. మద్యనిషేధం అమలు చేస్తే దొంగమార్కెటు పోతుందని వైద్యనాథ అయ్యరుగారన్నారు. మద్యనిషేధానికి, దొంగమార్కెటుకు సంబంధ మేమిటో నాకు గోచరించడంలేదు. (నవ్వు) దొంగ మార్కెటు, బట్టకు, తిండికి జరుగుతోంది గాని, కల్లు, సారాయి వ్యాపారం బాహాటంగానే సాగుతోంది.

పాపకార్యం

మద్యం ముట్టడం పాపకార్యమని సర్వమతాలు బోధిస్తున్నయి. అందులో ముఖ్యంగా క్రైస్తవమతం మరీని (వినండి వినండి) మతయుక్తంగా ద్రాక్షసారాయిని పుచ్చుకోవడానికి 'పర్మిటు' ఉండాలి. అన్నమాటను 'అథారిటీ' అన్న పదంగా మద్యనిషేధ చట్టంలో గత ప్రభుత్వంవారు మార్చారు. ఆ మాటకూడా తీసేసి మతాధిపతులకు స్వేచ్ఛ ఇవ్వండని కోరుతున్నాను. రాయలసీమ మండలాల్లో మద్యనిషేధం అమలుచెయ్యడానికి చుట్టుపక్కల ఉండే బంగానపల్లి మున్నగు సంస్థానాల్లో గంజాయి మున్నగు మత్తద్రవ్యాల నిషేధించటానికి మంత్రివర్గంవారు సకలయత్నాలు చెయ్యగోరుతున్నాను."

ఎస్. ఎం. ఆర్. సుబ్బరామన్ గారు మంత్రివర్గాన్ని మద్యనిషేధానికి అభినందిస్తూ మధురజిల్లావాసులు తమవంతు ఎప్పుడా అని ఎదురు చూస్తున్నారన్నారు.

"మాసహకారం మీకు ఇస్తాం"

రజాఖాన్ గారు ఇల్లా చెప్పారు:—కాంగ్రెసు 20 ఏండ్లుగా ఆందోళనచేస్తోంది. కాబట్టి మద్యనిషేధం పెడుతున్నామని కాంగ్రెసు సభ్యులు అన్నారు. ఇస్లాం మతం 1300 ఏండ్లుగా దాన్ని ఘోషిస్తోందని నేను చెబుతున్నాను 8 జిల్లాలలో ప్రవేశపెట్టడం సబబుగా ఉంది. మేము హృదయపూర్వకంగా ఇందుకు తోడ్పడుతామని ముస్లిలీగు సభ్యుల తరఫున హామీ ఇస్తున్నాను. (హర్షం) ఈ విధంగా రాజకీయాలను పాధించడం మా అభిమతంకాదు (వినండి. వినండి లీగు సభ్యులు) కొందరు మంత్రివర్గపక్షంవారే ఆపనిచేశారు. మేము మటుకు వారి మాయలో పడలేదనీ, వారిని బలపరచడం లేదనీ విన్నవిస్తున్నాను (వినండి వినండి) ఇక పన్నులగూర్చి రహదార్లు—అనీ ప్రభుత్వాయత్తం చెయ్యాలని వైద్యనాథఅయ్యరుగారన్నారు. న్యాయవాదవృత్తినే జాతీయాయత్తం చెయ్యాలనినేనుచెబుతున్నాను (వినండి. వినండి) దొంగసారాయి మున్నగు ఆటంకాలను గూర్చి మంత్రివర్గం వారే తగు జాగ్రత్తపడగలరనే విశ్వాసం మాకున్నది.

కోటిరెడ్డిగారి జబాబు

మంత్రి కోటిరెడ్డిగారు చర్చకు జబాబు చెప్పుచు యిట్లు నుడివిరి. మద్యనిషేధం బలవంతంగా అమలు జరుపుట ప్రజల స్వేచ్ఛ నరికట్టుటయని విమర్శింపబడెను. సంఘంయొక్క శ్రేయము ననుసరించి ప్రత్యేకవ్యక్తుల స్వేచ్ఛను కొన్ని సందర్భాలలో అరికట్టుట అవసరం. త్రాగుడువలన ఎందరో పెద్దలు పిన్నలు నడిప్రాయమున మరణించిరి. ఇండియాలో మద్యనిషేధం అమలుజరుపుట చాలసులభం. నూటికి 99 మంది త్రాగుడు కూడదనే చెప్పుదురు.

మంత్రులుకూడ యితర సభ్యులవలెనే మద్యనిషేధం వీలయినంత త్వరలో అమలు జరపాలనే హృదయపూర్వకంగా ఆశించుచున్నారుగాని, ఏదో రాజకీయపుటెత్తుగా దీని నమలు జరుపుచున్నారనుట న్యాయంకాదు. ఒకేసారి రాష్ట్రమంతా అమలుజరుపుటకు తగినరాబడి చూసుకోవాలి. పరిపాలనా సౌష్ఠవం చూసుకోవాలి. తీరా ఉత్తరువుచేసి అమలుజరుపలేకుండినచాలచిక్కు లేర్పడును. రాష్ట్రమంతా అమలు జరిపినపుడు, చేరువ సంస్థానాలు అమలు జరుపకుండినచో ప్రయోజనముండదు. కనుక సంస్థానాలతో సంప్రదించి కూడదీసుకు రావలెను.

నిషేధకార్యం 8 జిల్లాలలో యీయేడు, పూర్తిగ వచ్చేయేడు అమలుజరపాలంటే, ఆపూటీ పోలీసు ఉద్యోగుల కొప్పగించాలా, ఎక్సైజువారి కొప్పగించాలా యని సందేహంకలుగును. కొన్నిజిల్లాలలో ఎక్సైజు శాఖవారికి యీ పని ఒప్పగించి, వారెలా పనిచేస్తారో చూసి, బాగుంటే వచ్చేయేడు పూర్తిగ వారికి ఒప్పగించుటకు ప్రభుత్వంవారు నిశ్చయించిరి. వారు సరిగా చేయులేకుంటే యితరవిధాలు ఆలోచింతుము.

గతకాంగ్రెసు మంత్రివర్గం ఉన్నపుడు మద్యనిషేధం విఫలమయిం దనడం సరికాదు. మంత్రివర్గం ఉన్నంతకాలం దొంగ సారాయి తయారుచేయుట జరుగలేదు. అమెరికాలోవలె ఇండియాలో మద్యనిషేధం విఫలంకాదు. ఇండియా పరిస్థితులు వేరు. ఇచట జయప్రదంగా అమలుజరిపి ప్రపంచానికి మార్గదర్శిగా నుండవచ్చును.

కల్లుగీతలు మానిపించనిమ్మట బెల్లం తయారుచేయించే యేర్పాటు చేయదలచితిమి.

మద్యనిషేధం అమలుజరిపిన జిల్లాలకు తగిలియున్న తాలూకాలలో కల్లుగీతలు తగ్గించి, సారాయిసప్లయి మామూలుకన్న తగ్గించి, మద్యనిషేధ ప్రాంతాలకు దొంగతనంగా సరఫరాచేయు వీలులేకుండ చేయుదుము.

మహమ్మదీయ ఉద్యోగులు

ఎక్సైజుశాఖలో బంట్రోతులకు పింఛనుగ సగంజీతం యిస్తున్నారు కాని, 1/8 వంతుకాదు. సబుఇనస్పెక్టరులకు ఉన్నతోద్యోగాలు యిచ్చే అవకాశాలున్నాయి. సంపూర్ణ మద్యనిషేధం అమలుజరిపినపుడు జీతాల గ్రేడులపద్ధతి తీసేయడం గూర్చి ఆలోచింతుము.

ఎక్సైజుశాఖలో ముస్లిము ఉద్యోగుల సంఖ్య తక్కువన్నారు. 517 సబ ఇనస్పెక్టరులలో 75 మంది, అసిస్టెంటు ఇన్‌స్పెక్టరులు 57 గురులో 4, 10 అసిస్టెంటు కమిషనరులలో 2 ముస్లిములుగలరు. జనసంఖ్యలో ముస్లిములు నూటికి 8 గురు గలరు.

హమీదుఖాను:-కాదు 20 వంతు.

కోటిరెడ్డి:-నూటికి 20 మంది ముస్లిములున్నారని మీరు రుజువుచేసినచో నేను 25 వంతు ఉద్యోగాలు ముస్లిముల కిస్తానని సవాలు చేయగలను. (వినుడు; వినుడు)

హ. ఖాను: బంట్రోతుల సంఖ్య ఎంత.

కోటిరెడ్డి:-బంట్రోతులుగ ఎందరేనా ముస్లిములు వస్తున్నారు. ఎందరు వచ్చినా ఉద్యోగాలిస్తాము. (నవ్వు) ఉన్నతోద్యోగాల సంఖ్య తక్కువయినందున కమ్యూనలు జి. ఓ. అమలు జరుప వీలు లేకున్నది.

మద్యనిషేధ కార్యనిర్వహణకు యిది వరకు అనతిదూరంగల యూరోపియను ఉద్యోగిని నియమించుటకు ఎందుకాక్షేపణ నుండాలో తెలియకున్నది. పనులు పోయిన కల్లుగీతవారికి పనులు కల్పించుటకును త్రాగుడు మానేవారికి వ్యాసంగం ఏర్పాటుచేయుటకును తగు ఆలోచన చేస్తున్నాను. అని చెప్పి మంత్రిగారు బడ్జెటు కోతలను ఉపసంహరించుకోమని కోరిరి.

ప్రధాని సమాధానము

ప్రధాని ప్రకాశం పంతులుగారు చర్చకు సమాధానముగా ఇల్లా చెప్పారు:- మొదట నాల్గుజిల్లాలలో ప్రవేశపెడతామని చెప్పి 8 జిల్లాలలో ఎందుకు ప్రవేశపెడుతున్నారనీ, 16 కు 24 కు మార్చరాదా అనీ కొందరు అడిగారు. ఈ సభవారి ఎడ, సభ్యుల ఎడ మావిధిని నెరవేర్చవలసి ఉన్నది. ఏ ప్రజా ప్రభుత్వమూ గూడా ప్రజాభిప్రాయాన్ని తిరస్కరించలేదు. ప్రజలు శాసనసభ్యుల్ని ఎన్నుకున్నారు. వారినుంచి ఈ ప్రభుత్వ సభ్యులు వచ్చారు. ప్రజలంతా వచ్చి మా అభిప్రాయం ఇదీ అని చెప్పటానికి ప్రత్యక్షావకాశం లేదుగదా. అందువల్ల శాసనసభ్యులద్వారా వారి అభిప్రాయాన్ని తెలుసుకొని, రాజ్యాంగం రూల్సు ప్రకారం నడుచుకోవలసి ఉంది.

గౌరవాన్ని ప్రతిష్ఠను నిలబెట్టాం

ఈ ఏటికి మద్యనిషేధం అసలు ఎత్తుకోవద్దనుకున్నాము, మేము ఒక్కసేలంలో పెడితే చాలదా అని మొదట అనుకున్నాము. అడ్వయిజర్ల ప్రభుత్వంవచ్చి అది వరకుఉన్న నాల్గు జిల్లాలలోనూ రద్దుచేసినందువల్ల ఆనాల్గు జిల్లాలలో మనగౌరవం ప్రతిష్ఠ నిలవాలంటే అమలుచెయ్యాలని నిశ్చయించుకున్నాం.

బయట వత్తిడిలేదు

ప్రభుత్వపాలనలోనూ, ఆర్థికవిషయాల్లోనూ మే మేమి అనభవజ్ఞులంకాదు. అనుభవజ్ఞుల సలహాలను తీసుకుంటాం. ఇక రిజర్వు నిధులు ఉన్నాయిగదా 24 జిల్లాలలోనూ ఎందుకు ప్రవేశపెట్టరాదని కొందరు అడిగారు. వారు చిత్తశుద్ధితోనే ఆ మాట అన్నారు. వారు బయటనైనా,

4 వ పేజీచూడుడు



మీ కేశములు బలముగా, తీర్చి దిద్దినట్లు ఉండవలెనంటే యీ క్రింది మాదిరి ప్రతిరోజు తప్పకుండా చేయవలెను.

మరి పోవుటకుగా మీ కేశములను రోజుకు రెండుమార్లు శుభ్రముగా రుద్దుడు. కుదుళ్లు, తలచర్మము శుభ్రపరచుటకుగా మర్దనచేయుడు. తడియారునట్లుగా జుట్టును ఎండలో ఆరబెట్టుడు. ఆ తరువాత తలచర్మమునకు, కుదుళ్ళకు లోనికి యినకునట్లుగా 'జబాకుసుమ్'ను నొక్కి రాసినట్లయితే మీ కేశములు చక్కగా పెరుగును.

కేశసౌందర్యానికు రాజు వృద్ధికి
జబాకుసుమ్
ఎ. కె. సెన్. అండ్ కాంపెనీ లిమిటెడ్, జబాకుసుమ్ హౌస్, కలకత్తా.
TGJ.4/546

మూలవ్యాధిని
యెందుకు
రూపుమాపకూడదు?

జాంబక్ అద్భుతముగా
ఉపశమింపజేస్తుంది

ప్రాణకంటకమైన ఆ ప్రేగుల జబ్బు, మూలవ్యాధినుంచి విముక్తులుకండి. దుర్భరమైనమంట, ఎడతెగని రక్తస్రావాన్ని అశ్రద్ధచేసి నీరసించకండి. అద్భుతమైన యీమూలికా అంజనము చెడిన నరాలపై అద్భుతముగా పనిచేస్తుంది. బాధను, రక్తస్రావాన్ని అరికట్టి మూలవ్యాధిని మటుమాయం చేస్తుంది. కాబట్టి యీమీదట అశ్రద్ధపడకండి. అనుదినం జాంబక్ అంజనాన్ని వాడండి.

ఏజంట్లు:—దాదా అండ్ కో., పార్కుటౌన్, మద్రాసు.

ఎల్లప్పుడు జాంబక్ వాడుడు
ZAM-BUK
ఇందు జంతువుల క్రొవ్వు లేదు

జీవితమాధుర్యాన్ని అనుభవించండి!

యువకుడా! ఉత్సాహివి కమ్ము. విచారించెదవేల? జీవితమాధుర్యాన్ని అనుభవించుటకు సుప్రసిద్ధ సెక్సాలజిస్టు డా॥ నాగును సంప్రదించుము. రహస్యవ్యాధులు మూలవ్యాధి, వీటితో యిక బాధపడవద్దు. డాక్టరు నాగు, సెక్సాలజిస్టు, హారూ హౌ ఎటలు, 24, బ్రాడ్వే, మదరాసు. జనాబులకొరకు తగు సలహాలనిశ్శుల్కముగా సంప్రదించుదు. సంప్రదించు కాలము. 8 మొదలు 12 వరకు, సాయంత్రము 4 మొదలు 8 వరకు. ఆదివారము 8 నుండలు 12 వరకు. సాయంత్రము మూసివేయబడును.
ఉత్తరప్రత్యుత్తరాలు రహస్యముగా నుంచబడును.

Build Health A Joy

అంటువ్యాధులనుండి కవచంలా ప్రాణాన్ని రక్షించడమేగాకుండా లివర్ జబ్బులు చర్మవ్యాధులు నేత్రరోగాలను నివారిస్తుంది.

LACTOLAN PUT YOU RIGHT
CALCUTTA CLINICAL RESEARCH
6 CHOWRINGHEE ROAD = CALCUTTA
Branch: SITABALDI, NAGPUR

GROWING VEGETABLES SAVES YOUR FOOD-GRAINS.

Why get dejected over the cut in your Rations ? Grow your own vegetables. There you help yourself and the country. For growing good and nutricious vegetables use Pocha's best and tested seeds.

POCHA'S SEEDS SATISFY !

PESTONJEE P. POCHA & SONS LTD.
8 NAPIER ROAD, POONA

ఉచితము

ప్రెంచి ఆర్టు ఫోటోలు

క్రొత్తవి, మంచి అందమైనవి, మంచి పోజులలో తీయబడిన నిజమైన సుందరీమణుల ఫోటోలు, ప్రతి ఆర్డరుతోను, 1945 పెన్ మాడల్ ఉచితంగా పంపబడును. స్టాకు మితంగా వున్నది. వెంటనే త్వరపడుడు.

6 (2-69)

GARG BOOK DEPOT,
Anarkali, Lahore.

Allenburys Glycerine & Black Current PASTILLES

గొంతు రాచుకొనిన జబ్బులకు

P.1.37

చక్కెర సెంట్రిఫ్యూగల్ యంత్రములు



చేతితో పనిచేయు గర్ బాస్కు టైపు, మరియు పవరుతో నడిపించబడే సుగర్ సెంట్రిఫ్యూగల్ యంత్రములు, కేన్ క్రషర్లు మొదలగు చక్కెరతాలూకు యంత్రసామగ్రికి BERY BROTHERS (Engineers), 15, Clive St, Calcutta కు వ్రాయుడు.

వేలం నోటీసు

చౌల పెద్ద మొత్తములలో మిగిలిపోయిన, జీప్సు, మోటారు సైకిళ్లు, షెవర్లెట్ లారీలు, వీనిలో చాలభాగము నడచునని, ఆగస్టు 22-వ తేది మొదలు ప్రతిరోజు ఉదయం 10 గంటలు లగాయతు, తరువాత రోజుల్లో గూడ, మద్రాసు అవేలోని, నెహోకిల్సు డిపావద్ద బహిరంగ వేలములో అమ్మబడును. ఆగస్టు 19-వ తేది నుండి తనిఖీ చూసుకొనవచ్చును. అప్పటి కస్వాము డబ్బు యిచ్చి పుచ్చుకొనే పద్ధతి మీదనే అమ్మకము జరుగును. పార్కు వద్ద తాత్కాలికముగా రిజిష్టరు చేయబడును. కొన్నకు, లారీలకు, ఒక్కొక దానికి (నడుచు దానికి) రెండు గాలన్ల పెట్రోలున్నూ మోటారుసైకిళ్లకు ఒక్కొక దానికి ఒక గాలను పెట్రోలున్నూ యివ్వబడును. క్యాటలాగు వున్నవారికే పార్కులోకి ప్రవేశము కలదు. ఖరీదు రూ 3/-లు. మదరాసులోని ముర్రే వారినుండి, వివరములు, క్యాటలాగు బడయవచ్చును.

ఆరోగ్యమందిరము

గవర్నరుపేట - బెజవాడ.

ఇక్కడ రోగులు నివసించుటకు చక్కని వసతిగలదు. శ్రీ భీమగ్రన్థ డాక్టరు ఆచంట లక్ష్మీపతిగారు ఈనెల 25 తేదీ ఆదివారము మొదలు 31 శనివారమువరకు బెజవాడలో నుండి రోగులకు సలహా నిచ్చెదరు.

బెజవాడ, 11-8-46. } సర్వాధికారి, సర్కసుమైదానం గవర్నరుపేట.

ఇండియన్ బ్యాంకు లిమిటెడ్

ప్రకటన

పుదుక్కోట సంస్థానములోని, పుదుపట్టిలో ఈ బ్యాంకు బ్రాంచి యొకటి 1946 ఆగస్టు 19-వ తేదీ సోమవారము నాడు తెరువబడును.

ఎన్. గోపాలఅయ్యర్,
శెక్రటరీ.

సీసాబిరడాలు

ప్రస్తుత ధరలు

నెంబర్లు	గ్రోస్ ఖరీదు
000.00.0.1,2,3	అ. 12/-
4, 5, 6	రు. 1-0
7, 8, 9	రు. 1/12
6, 7 (పార్టు)	రు. 1-0
8, 9 (పార్టు)	రు. 1-4
14.15.16.17.18.19.20 (పెద్దవి మూతి బిరడాలు)	రు. 5-4

కనీసము రు 10/-లకు ఆర్డరు యివ్వవలెను. రెలివరీ ఉచితము. స్టాకిస్టు ఏజంట్లకు ప్రత్యేక రేట్లు. జాబులు యింగ్లీషులో వ్రాయవలెను.

COCHIN TRADING CO.,
Post Box 7803, CALCUTTA.

గుఱ్ఱంమార్కు అహ్మదాంజనము

బాధపడుచున్న మానవకోటికి అమృతాంజనమైనది.

అహ్మదాంజన్ డిపో, పో. బా. నెం. 654, రాయపేట, మద్రాసు.

18-8-1946 నుండి ఏలూరు - రామకృష్ణలో

బాంబే టాకీస్‌వారి నూతనచిత్రము

నీ ప్రతిమా నీవే

తారాగణము:

స్వర్ణలత, దిలీప్ కుమార్, షానవాజ్, జ్యోతి మున్నగువారు.

2-వ వారము-సరస్వతి పిక్చర్ ప్యాలెస్ బెజవాడ

24-8-46 నుండి కాకినాడ . ఎల్ఫిన్

6-9-46 నుండి రాజమండ్రి గజలక్ష్మి.

16-8-46 నుండి భీమవరములోని మారుతీ టాకీస్‌లో

బొంబాయి టాకీస్‌వారి

జ్వర్ భాటా

తారాగణము:

మృదుల, దిలీప్ కుమార్, ఆగాఖాన్, సామిస్ మున్నగువారు.

ఈస్టరన్ పిక్చర్సువారి విడుదల.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St., G. T., Madras.

మద్రాసు అసెంబ్లీ

(8-వ పేజీ తరువాయి)

లోసలివారైనా వ్యత్యాసం లేదు. ఎవరి అభిప్రాయాన్ని వారు వెల్లడించుకొనే స్వాతంత్ర్యం ఉంది. అయితే దాన్ని ఆలోచించటానికి కొంత వ్యవధి తీసుకోవలసి వచ్చింది. మాపార్టీ సభ్యులకే నచ్చచెప్పటం కష్టమైంది. ఎస్టేటైతే ఈ విషయమై వారి అభిప్రాయం ప్రబలమౌతుందను కున్నామో వారికి పరిపాలనలోని ఇబ్బందులు తెలియక పోయినా వారిఅభిప్రాయాన్ని సరళగొనవలెనను కున్నాము.

8 జిల్లాల నిర్ణయం

మంత్రివర్గంలో గవర్నరుగారి అధ్యక్షతన ఈ విషయాన్ని చర్చించాము. ఆయన చాలా ఉదారహృదయుడు. ఇది నేను చెప్పడం మొదటిసారికాదు. బడ్జెటు ఒకసారి తయారుచేశాక ఈమాదిరిగా మార్చటం ప్రపంచంలో ఎక్కడా జరిగినట్లు చూడలేదు. అయితే 8 జిల్లాల నిర్ణయానికి వచ్చాము. ప్రపంచంలో ఎక్కడా జరగకపోయినా మన మీవిధంగా మనరాజ్యాంగాన్ని నిర్మించుకున్నాము. బయటవారి వత్తిడివల్ల ఈపని చేశారని కొందరు ఆరోపించారు. బయటి వత్తిడి అనేది మాకేమీ లేదు. బయట కొందరు ఆందోళన చెయ్యవచ్చు. వారికి ఈ నియమాలు, నిబంధనలు తెలియక అయి ఉండవచ్చు. అయినా శాసనసభ్యుల అభిప్రాయాన్ని మన్నించవలసి ఉంది. కాబట్టి దాన్ని మన్నించాము.

గంజాయి, నల్లమందు, సుర్రప్పంజేలు, నుంచివచ్చే రెవెన్యూ గూడా మాసెయ్యాలని కొందరు సభ్యులన్నారు. అది పాపపు ద్రవ్యమని ప్రభుత్వానికి తెలుసు.

హెచ్చు ఖర్చుకు సమాధానం

ప్రభుత్వం ఖర్చు హెచ్చుచేసిందని కొందరు ఆక్షేపించారు. ఈ ప్రభుత్వం రాజ్యంలోకి వచ్చేసరికి క్షామదేవత ప్రత్యక్షమైంది. అడ్వయిజర్ల రాజ్యంలోనే కొన్ని చిహ్నాలు కనిపించటంవల్ల వారూ యథాశక్తిని క్షామనివారణకు ప్రయత్నించారు. ఇతర ప్రాంతాలనుంచి దిగుమతులకు పాలు, గోధుమలు మున్నగు వాటి సరఫరాకు కొన్ని కోట్లు అవుతోంది. అడ్వయిజర్ల ప్రభుత్వంలోనే ఖర్చు హెచ్చుఅవటం ప్రారంభించింది. ఇవాళ ఇది కొత్తగాదు. హెచ్చుఖర్చు తగ్గించటానికే ఈ ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారు. 2½ కోట్ల పాలపిండికి ఆర్డర్లు వెనక జారీఅయిఉంటే వచ్చినంతవరకు తప్ప మిగతా ఎగుమతులు రాకుండా ఉత్తర్వుచేశారు.

సమ్మె తదంగం

రాష్ట్రమంతటా ఇప్పుడు ఒక సమ్మె తదంగం వ్యాపించింది. సమ్మె ఆటవల్లనే సర్వమూ పరిష్కారమౌతుందనీ, ఈ ప్రభుత్వం కూలిపోతుందనీ నమ్మేవాళ్లు కొందరు ఉన్నారు. ఈసందర్భంలో ఈ సభలో సభ్యులు ఉపయోగించే ప్రతిమాట ఆచి తూచి ఉపయోగించాలి. బయటి వారికన్న ఇక్కడివారినోట పల్లెత్తుమాట జారిందా మరింత ఆందోళనకు కారణమౌతుంది. అందువల్ల ప్రతివారు జాగ్రత్తగా మెలగాలి.

ప్రజాప్రభుత్వం

ఇది ప్రజాప్రభుత్వం. ప్రజల ప్రభుత్వం. దీన్నెవరూ భగ్నంచెయ్యలేరు (వినండి, వినండి) లక్షలాది జనము దీనివెనకఉన్నారు. ఈ ప్రభుత్వాన్ని భగ్నంచెయ్యడమంటే ప్రజల నడుములు విరగగొట్టడమే నన్నమాట" (దీర్ఘ హర్షధ్వానాలు.)

స్టాంపుల డిమాండు

స్టాంపులను తయారుచేసి అమ్మేందుకు గాను కావలసిన రు. 1232000 మొత్తం గ్రాంటు కావాలని రెవిన్యూమంత్రి శ్రీ కే. ఆర్ కరంత్ గారు ప్రతిపాదించారు.

మహ్మద్ ఇబ్రహీముగారు కోతతీర్మానమును ప్రతిపాదిస్తూ యుద్ధం ముగిసిపోయిన కారణమున యికమీదటకూడ స్టాంపుల ఎక్కువ రేట్లు అలాగే ఉండనిచ్చుట కెట్టి అవసరము కల్పించలేదన్నారు.

శ్రీ కే. వరదాచారిగారు (చిత్తూరు) మాట్లాడుతూ, స్టాంపులు అమ్మేవారికి ఎక్కువ విలువగల స్టాంపులు అమ్మేందుకు అనుమతి లేకపోవడంవల్ల న్యాయవాదులు చాలా యిబ్బందులకుగురియగుచున్నారని, విలువైన స్టాంపుపత్రాలుకూడా విక్రయించేందుకు వారికి అధికారం యివ్వాలని కొన్నిస్థలాలలో మునసబుకోర్టులకు చాలా దూరంగా తాలూకా కచ్చేరీలు ఉండడం చేత స్టాంపులు కావలసినపుడల్లా న్యాయవాదులు ఎక్కువదూరం పోవడం చాలా కష్టమౌతుందనీ చెప్పారు.

రెవిన్యూమంత్రి శ్రీ కే. ఆర్ కరంత్ గారు ప్రత్యుత్తర మొసగుచూ 1943 సం\ లో ద్రవ్యోల్బణము దుర్లక్షణాలు తగ్గించే ఉద్దేశ్యంతో స్టాంపులధరల పెంచడమైనదనియు, యుద్ధం ముగిసినప్పటికీ పరిస్థితులు యింకా అలాగే ఉన్నదనియు చెప్పారు. వెనుకటి ప్రభుత్వం కోర్టు రుసుము స్టాంపులపట్టు సవరించుటకు ఒక ప్రత్యేకోద్యోగిని నియమించినది. ఆ పట్టు సవరించుటకు ప్రస్తుత ప్రభుత్వం ఉద్దేశించియున్నది. శ్రీ కే. వరదాచారిగారు తెలిపిన యిబ్బందులను గూర్చి విచారణ చేసి సవరించడమగునని కూడా చెప్పారు.

సభవారి అనుమతిపై కోత తీర్మానం ఉపసంహరింపబడి స్టాంపులడిమాండు రూ 1232000 మొత్తం ఆమోదింపబడెను.

అటవి పరిపాలనగూర్చి విమర్శలు

అటవీశాఖామంత్రి శ్రీ బి. వీరాస్వామిగారు అడవుల పద్దు క్రింద రూ 7460100 గ్రాంటుకై అనుమతి కోరుతూ ప్రతిపాదించారు.

మహ్మద్ ఇస్మేలుసాహేబుగారు ప్రతిపక్షనాయకుడు ఆ మొత్తంలో రూ 100 తగ్గించమని కోత తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ యిల్లా చెప్పారు. అడవులనుండి కలప ఉత్పత్తి రానురానూ తగ్గుచున్నది. దానిని ఆపటానికి ప్రయత్నించవలెను. తోళ్లు పదునుచేసే కలప చందనపు చెక్క, తేనే మున్నగునవి సమృద్ధిగా ఉత్పత్తి యగునట్లు చేయుటకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు తోచదు. తోళ్లు పదును చేసేందుకు కావలసినచెక్క దక్షిణాఫ్రికా నుంచి ప్రతిఏడూ దిగుమతిచేయడమగుచున్నది. ఆ కలప మనదేశంలోనే దొరుకునట్లు చేయుటకు ప్రభుత్వం చర్య తీసుకోవలెను. రంగులు తయారయ్యే వృక్షాలను కూడా పెంచవలెను. అటవిశాఖ ఉద్యోగులలో ముస్లిములకు యిపుడు తగు ప్రాతినిధ్యం లేకున్నది. ఈ లోటు తీర్చాలి.

అడ్జర్న మెంటు ప్రతిపాదన

మహ్మద్ ఇస్మేల్ సాహేబుగారు తన ఉపన్యాసం ముగించేముందు రేపు ముస్లిముల ప్రత్యేక చర్యదినము కావడంచేత అసెంబ్లీ సమావేశం 17 వ తేదీకి వాయిదా వేయవలెనని కోరుతూ అడ్జర్న మెంటు ప్రతిపాదనను ప్రతిపాదించారు. నిబంధనలనుసరించి ఆప్రతిపాదన క్రమంగాలేదని స్పీకరు నిర్ణయమొసగి సభను 16 వ తేదీ 11 గంటలకు వాయిదా వేసెను.

ఉ. వి. జిల్లా కాంగ్రెస్ ఎన్నికలు

11-8-46 తేదీని శ్రీ గరెమెళ్ల కుమారస్వామి ఎం. ఎల్. ఎ. గా రిజర్వుతను ఆమదాలవలసలో ఉత్తరవిశాఖజిల్లా కాంగ్రెసు కమిటీ సభ్యులు సమావేశమై. 123 రకు 98 గురు హాజరైరి. కొంతచర్చ జరిగినపిమ్మట అధ్యక్షుస్థానమునకు అబ్దుల్ రహిమాన్ ఖాన్, సుంద్ర శ్రీనివాసరెడ్డి గార్లు పోటీచేశారు. రహిమాన్ ఖాన్‌కు 63 న్నూ శ్రీనివాసరెడ్డికి 35 ఓట్లు వచ్చినవి. రహిమాన్ ఖాన్ అధ్యక్షుడుగా ఎన్నుకోబడినట్లు ప్రకటింపబడినది.

నూతన కార్యనిర్వాహకవర్గం

అధ్యక్షులు-అబ్దుల్ రహిమాన్ ఖాన్ (ముస్లిమ్)

ఉపాధ్యక్షులు-కొప్పిశెట్టిరామమూర్తి నాయుడు (ఒరిస్సా ఆంధ్రుడు)

ప్రధాన కార్యదర్శి-త్రిపురాన శ్రీహరి రావు, సంయుక్తకార్యదర్శులు-కొత్తపల్లి పున్నయ్య (హరిజన్)

సభ్యులు-బోడపాటి సత్యనారాయణ భమిడిపాటి కృష్ణమూర్తి (ఒరిస్సా ఆంధ్రులు) శివల రామమూర్తి, ప్రభోరామ కృష్ణారావు, కన్నేపల్లి మార్కండేయ శర్మ, ముద్దాడ లచ్చనాయుడు, బెండి అప్పలసూరి, గంటా లక్ష్మీనారాయణ గార్లు.

మదరాసు ధరలు

మదరాసు, ఆగస్టు 16:

వేరుసెనగ: (531పౌ॥ 1-కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం మెషిన్ (సేల్స్‌టాక్సుతోసహా) పప్పు మదరాసువెల 97-0-0.

ఇంగ్లీషు కాండి (500 పౌను గలది) 1-కి చెక్కురకంస్టాకులేదు. ఎక్సు పెల్లర్ (సేల్స్‌టాక్సుతోసహా) మదరాసు, "ఆఫీసు" 217-0-0 220-0-0 "బజారు" 220--0 225-0-0 టెంకాయనూనె 88 పౌను గలడబ్బా 34-4-9 ఆముదము మిల్ డిలెవరి ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషుకాండి 500 పౌనులుగలది 270-0-0 చక్కెర: ఉయ్యూరు "ప్యారీ" £8-0 3.

బంగారు - వండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు సవరసు 1 కి ఎడ్వర్డు బొమ్మ వెల 65-12 0 పెట్లాబంగారు తులం 95-8-0 మూసబంగారు 94-4-0 సీమ వెండి తులము 100 కి (రెడి) 165-8 0 తులం వెండి 1 కి 1-11-0.

నూలుధరలు

మధురమిల్సు.—20 నెం. బూడిదరంగు (10 పౌ) రూ. 12-1-0 40 నెం. బూడిదరంగు (10 పౌ) 17-14-0, 60 నెం. బూడిదరంగు (5 పౌ) మొదటిరకం 18-4-0. డిటో 2 రకం 16-9-6, 80 నెం, బూడిదరంగు (5 పౌ) 24-4-0. కోయంబత్తూరుమిల్సు.— 40 నెం. కామధేను (10 పౌ) 17-14-0.40 నెం. ఇతరరకాలు (10 పౌ) 17-4-0. 60 నెం. కొత్తారి మొదటిరకం (5 పౌ) 18-4-0. 60 నెం. అలగప్ప కొచ్చిన్ (5 పౌ) 18-4-0. 60 నెం. (5 పౌ) పయోనీరు 2వ రకం 16-9-6 80 నెం. ఇతరరకాలు (5 పౌ) 24-4-0. రైల్వేరేట్లు యితర ఖర్చులు ప్రత్యేకం.

న్యూయార్కు దూది మార్కెటు

న్యూయార్కు, ఆగస్టు 15:

న్యూయార్కు దూది: అక్టోబరు 35.91/35.91 డిసెంబరు 36.00/36.00 జనవరి 35.87/35.87 మార్చి 35 88/35.88 మే 35 50 / 35.52 జూలై 35.01/35.01 అక్టోబరు 31.92/31.92 డిసెంబరు 31.75/31.75. జనవరి 31.68/31.68.

మిడ్లింగ్ హోజరు	36.76
అక్టోబర్ (గరిష్టధర)	£6.14
(కనిష్టధర)	35.91

మీ విరోధులను గుర్తించండి : వృద్ధాప్యం

నవీన శాస్త్రం విశేషంగా మనుష్యుల్ని సరియైన వృద్ధాప్యం కలిగేటంత వరకూ జీవించేటట్లు చేస్తుందికాని మంచి ఆరోగ్యంలేని వృద్ధాప్యం అతిబాధకరం. మీరు యుక్తవయస్సులోవున్నా ఆరోగ్యంతో వృద్ధులు కావటం తెలుసుకోవాలి. నడివయస్సు దాటినవారికి కలిగే అతి మూత్రం, అధిక రక్తపోటు, పుట్ట వ్రణము, వికలాంగత్వం మొదలైన దీర్ఘ వ్యాధులబాధల్ని నివారించటానికి వైద్య ప్రపంచం ఇప్పుడు ప్రయత్నిస్తున్నది. కాని ఈ వ్యాధులూ, వృద్ధాప్యంలో కలిగే తదితర లక్షణాలూ ఒకసారిగా కనిపించవు వీటిలక్షణాలు తీవ్రదశకువచ్చి, బాధకలిగించటానికి వృద్ధాప్యం పూర్వమే చాలాకాలంనుంచి పేరుకునివుంటయి. కాబట్టి వృద్ధాప్యం కలగకముందు మీ ఆరోగ్యాన్ని కాపాడుకోటానికి తరుణం ఇప్పుడే.

సలహా

మీరు పెద్దవారవుతున్నప్పటికీ కొత్త అభిప్రాయాలను పెడచెవిని పెట్టకండి. పనిపాటలు చేయండి. మంచి ఆహారం మితంగా పుచ్చుకొనండి. భంగం కలగని సుఖనిద్రపొండి. వీళ్లు ఎక్కువగాతాంగండి. శుభ్రమైనగాలి, సూర్యరశ్మి అలవాటు చేసుకుని సంవత్సరపొడుగునా తప్పకుండా తగినంత వ్యాయామంతీసుకొనండి.

ఎప్పటికప్పుడు మీ డాక్టరును చూడండి

సంవత్సరానికి కనీసం ఒకటి లేక రెండుసార్లు అయినా మీ డాక్టరుచేత పరీక్ష చేయించుకొనండి. మీకు తర్వాతేనష్టం కలిగించే వ్యాధులను వాటిలక్షణాలను సమయంలో గుర్తించే అవకాశం ఆయనకు ఇయ్యండి. ఆరోగ్యకరమైన ఆహారాదులలో ఆయనసలహా పుచ్చుకొనండి.

దేశ ఆరోగ్యాన్ని వాంఛించుతూ.
అలంబిక్ కెమికల్ వర్క్సు కంపెని లిమిటెడ్ వారుచేసిన ప్రకటన.

AL. 347.

యునిఓ బ్యాంకు

3 సంవత్సరముల క్యాష్ సర్టిఫికెట్లలో ధనమును పెట్టుబడిపెట్టుడు.

- జారీచేయు ఖరీదు రు 100/- లకు రు 92/8
- వడ్డీ 2.7% సాధారణ వడ్డీ
- రూల్సులో తెలిపిన రేట్లు ప్రకారము వడ్డీతో. 10 రోజుల నోటీసుమీద పూర్తి మొత్తము తిరిగి చెల్లించబడును.

పూర్తి వివరములకు:—

ది యునైటెడ్ కమర్షియల్ బ్యాంకు లిమిటెడ్.

2, రాయల్ ఎక్సుచేంజి ప్లేస్, కలకత్తా లేదా బ్రాంచీలలో దేనికైనను

310-11, లింగచెట్టివీధి, మదరాసు : కే. ఆర్. కే. అయ్యంగార్, మేనేజరు.

సౌకార్‌పేట (సబ్ ఆఫీసు) ఆర్. వేణుగోపాల్, మేనేజరు.

ఆహ్లాదమయ కాలక్షేపము

సంగీత, హాస్య, కరుణరస పూరితము

లాల్-హవేలి (హిందీ)

మదరాసులోని వెల్లింగ్‌టన్‌లో

ఇప్పుడు ప్రదర్శింపబడుచున్నది.

రంకా పిక్చర్సువారి విడుదల.